స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 57 : : హైద్రాబాద్, మంగళవారం 28-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

8 నిమిషాలలో 13 వేల కప్పుల కాఫీసరఫరా

లండన్, ఫిబ్ర 27: 44 అంతస్థులలోని 5,500 మంది ఉద్యోగులకు 18,000 కప్పుల కాఫీ లేదా టీ సరఫరానేసే యంత్రాలను లండన్‌లో ధేమ్సునది దక్షిణఒడ్డున మూడు భవనాలలో అమర్చారు. ఈ 18,000 కప్పుల పానీయాన్నీ అందజేయడానికి సగటున 8 నిమిషాలు మాత్రమే పడుతుంది. అంటే పానీయాల సప్లయ్‌కని కాలం వృథాకాదన్నమాట. ఈ మూడు భవనాలూ ఒకదానిపక్కన మరొకటి ఉన్నయ్. యంత్రాల అమరికకు రు 11,00,000 అయినది. కలిసివచ్చే భవిష్యత్తు దృష్ట్యా ఇదేమంత ఎక్కువ కాదు అంటారు. ఈ సౌకర్యం సరిగ్గా వినియోగించుకోవడానికి వీలుగా కాలుగు కప్పులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటయ్.

మైసూర్ క్రొత్తమంత్రుల ప్రమాణస్వీకారం

బెంగుళూర్, ఫిబ్ర 27

మైసూర్ గవర్నర్ అయ్యగారి రామాచార్ ఒడయార్ నల్గురు క్రొత్త మంత్రులచే నేడు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ క్రొత్త మంత్రులు హెచ్. సి. వీరన్న గౌడ, హెచ్. డి. దేవరాజ్ అర్స్, బి. వైకుంఠబాలిగా, వీరేంద్రపాటిల్ వీరంతా పూర్వపు సంకీర్ణ మంత్రివర్గంలో పనిచేసిన వారే వీరితో కలుపుకొని మైసూర్ మంత్రిమండలి సభ్యులసంఖ్య 14కు పెరిగింది.

సమతపాక్షిక శక్తుల అటకట్టించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

పరిపాలనలో నైతిక విలువలను పాటించాలి

అధికారములో నున్నవారికి శ్రీ బి. రామమూర్తి సూచన

హైద్రాబాదు, ఫిబ్ర 27

పరిపాలనలో కనీసం నైతిక విలువలను పాటిస్తూ, అధికారములో నున్నవారు మార్గదర్శులు కావాలని 1961-62 బడ్జెట్ అంచనాలపై మాట్లాడుచు నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శ్రీ బి. శ్రీరామమూర్తి (కాం) సూచించారు.

"అధికార వినియోగం పరిపాలనలో అవసమ్మకము కలిగించునదిగా కారాదు. ప్రజలలో పరిపాలన యెడ అవసమ్మకము కలిగినచో అట్టి పరిపాలన సమర్థవంతంగాసాగదు ఈమధ్యనే హైకోర్టు ఒక మంత్రి చర్యపై తీవ్రముగా విమర్శించింది. హైకోర్టు తీర్పుపై రాజీనామా యిచ్చిన మంత్రి అభినందనీయుడు. కాని రాజీనామా మాత్రం ఇంకా పరిశీలనలో ఉన్నందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

"పరిపాలనలో అన్యాయము అని తీవ్ర ఉన్నట్లు ఎన్నో ఆరోపణలు చేయబడినవి కాంగ్రెస్ వాయకుల్లో వర్గ విభేదాలు, పరస్పర అపనమ్మకాలు నేడు ముఖ్యంగా కనిపిస్తున్నవి. విషయాలేవీ సంతృప్తికరంగా లేవు. శ్రీ నెహ్రూ హైద్రాబాద్‌కు వచ్చినపుడు ఇచ్చిన సలహా తర్వాత సమస్యలన్నీ తీరి కాంగ్రెస్ వాదులందు ఐకమత్యం కుదురుతుందని ఆశించబడింది. కాని అటిదేమీ ఋరుగలేదు. పరిస్థితులు విషమించాయున్నవి. వాటిని చక్కబెట్టుటకే అవసరమున్నది." అని శ్రీ బి. రామమూర్తి చెప్పారు.

అంతకుముందు స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు మంత్రివర్గమునందలి కతలను ప్రస్తావించి అందలిప్పుడు ఒకరిపై నొకరు ఆరోపణలు చేసుకుంటారని, అధికారవర్గంపై 43 ఆరోపణలు చేయబడినట్లు పత్రికలలో ప్రచురింపబడినవని, యీఆరోపణలు మంత్రుల అధికార దుర్వినియోగానికి సంబంధించినవి కనుక శాసనసభలో చర్చించబడాలని, మంత్రుల అధికార దుర్వినియోగాన్ని గూర్చి కమ్యూనిస్టు, స్వతంత్ర ప్రత్యర్థి పక్షాలేకాక అధికారములోనున్న కాంగ్రెస్ సభ్యులు కూడ ఆరోపణలు చేయుచున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం సక్రమంగా కొనసాగుటకు పరిపాలన నిష్పక్షపాతంగా సాగాలంటూ పరిపాలనా లోపాలను పరిశీలించుటకు పరిపాలనా ట్రిబ్యునల్‌ను నియమించాలని ఆయనకోరారు.

మంత్రులు చట్టమును, నిబంధనలను అతిక్రమించుచున్నారు. మంత్రులెట్లో అధికారులుకూడ అట్లే అని శ్రీ రాజగోపాల్ అన్నారు.

ప్రభుత్వంచే చేయబడిన బడ్జెట్ ప్రతిపాదనలను పునఃపరిశీలించుటకు అఖిలపక్షసభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించాలని కూడ శ్రీ రాజగోపాల్ సూచించారు.

తలపెట్టబడిన గ్రామీణ విశ్వవిద్యాలయమును త్వరలో స్థాపించుటకు ప్రయత్నాలుచేయాలని శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ (కాం) కోరారు.

తెలంగాణ ప్రాంతాభివృద్ధికి అంచలవారీగా అమలుపరచుటకు ఒకపథకాన్ని ప్రభుత్వం సిద్ధంచేయాలని శ్రీ దావర్ హుసేన్ (కాం) కాంక్షించారు.

70, 75 సంవత్సరాలకు పైబడిన వృద్ధులకు వృద్ధాప్యభృతి పథకమును శ్రీ గున్నయ్య (కాం) ఆహ్వానిస్తూ ప్రభుత్వ బంజరుభూముల పంపకమును త్వరగా చేయాలని కోరారు.

బడ్జెట్ అంచనాలందలి దాదాపు 4 కోట్ల లోటును సవరించుటకు యెట్టి మార్గములవలంబించబడినవో సూచింపబడలేదని, క్రొత్తపన్నులేవీ విధింపబడలేదని, వృద్ధాప్యభృతికయి రు. 8 లక్షలు ప్రత్యేకించబడినవని ఈ విషయాలనుబట్టిచూస్తే వచ్చే యెన్నికలను దృష్టిలో నుంచుకొని బడ్జెట్ సిద్ధం చేయబడినట్లుందని శ్రీ జి. నాగేశ్వరరావు (కమ్యూ) అన్నారు.

గత ఆగస్టులో హామ నివారణకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్ల శ్రీ కోటిరెడ్డి (కాం) ప్రభుత్వమునకు తన అభినందన తెలిపారు. వర్షాలు కురిసిన తరువాత ఊమ ప్రాంతాలందు పరిస్థితులు కొంతవరకు మెరుగయినవి. కాని భూమిశిస్తుమాఫీనిచ్చి, తక్కావి అప్పులను వసూలు చేయుటను ఆపి సహాయపడు అవసరం యింకాఉంది." అని ఆయన చెప్పారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలను చేపట్టునపుడు వాటినుండి వచ్చు ఆదాయమును చూసుకొనక ప్రభుత్వం వాటివలన కలుగులాభాన్ని దృష్టిలో నుంచుకోవాలని, యీ విషయములో గొప్ప ప్రాజెక్టులకన్నా చిన్న తరహా ప్రాజెక్టులే చాలావరకులాభదాయకమని ఆయన అన్నారు.

బడ్జెట్‌ను సిద్ధంచేయుపద్ధతి మార్చబడాలని శ్రీ వందేమాతరం రాంచందర్ రావు కోరారు. బడ్జెట్ పునఃపరిశీలనసంఘాన్ని యేర్పాటు చేయాలని శ్రీ రాజగోపాల్ నాయుడు చేసినసూచనను యీసందర్భంలో పరిశీలించారు.

లఘు పరిశ్రమలకై ప్రత్యేకింపబడిన మొత్తాలు మంత్రుల అభిమానులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు పంచబడుచున్నాయని శ్రీ రాంచందర్ రావు ఆరోపించారు.

విశాలఖమ్మం, తదితర ఆంధ్ర రేవులు అభివృద్ధి పథకాలని శ్రీ నరసింగరావు (కాం) కోరారు.

ఒక పంచవర్ష ప్రణాళికా కాలంలోనే పూర్తిగా నిర్మించుటకు బదులుగాతుంగభద్రా హైలెవెల్ కెనాల్ రెండు ప్రణాళికలందు విస్తరింపబడినందుకు శ్రీ ఎన్. సి. శేషాద్రి (కాం) ప్రభుత్వాన్ని విమర్శించారు. రాయలసీమలో బావులు చాలా లోతుగా త్రవ్వాల్సి ఉంటుంది కనుక అచటయిచ్చు బావుల సబ్సిడీని పెంచాలని ఆయన కాంక్షించారు.

హరిజనులకు బంజరు భూములను పంచుటలోఅభివృద్ధి యేమి లేదని శ్రీ మొహమ్మద్ తహాలీల్ (కమ్యూ) అన్నారు.

7 ఎమ్ 8 ఎమ్ బస్సులు

ఆగే స్థలాల వివరాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

చార్ మీనార్ మరియు సికింద్రాబాద్ స్టేషన్‌లమధ్య ఇటీవల ప్రవేశపెట్టబడిన 7 ఎమ్ బస్ 12 ప్రదేశాలలోను 8ఎమ్‌బస్ 11ప్రదేశాలలోనుఆగుతాయి. వానివివరాలు ఇవి:

7 ఎమ్ ఆగేస్థలాలు: చార్ మీనార్ పత్తర్ ఘట్టి, అఫ్జల్‌గంజ్ మస్జిద్ ఉస్మాన్‌గంజ్, మోజమ్ జాహి మార్కెట్, ఆబిడ్స్ మహబూబియా గరల్స్ స్కూలు, నిజాంకాలేజి, గాంధి మెడికల్ కాలేజి, లిబర్టీ టాకీస్, రాణిగంజ్ సికింద్రాబాద్ స్టేషన్.

8 ఎమ్ ఆగే స్థలాలు: చార్ మీనార్ సాలార్ జంగ్ మ్యూజియం అఫ్జల్‌గంజ్ మస్జిద్, ఉస్మాన్‌గంజ్ మోజమ్‌జాహి మార్కెట్, నాంపల్లి లక్డికాపూల్, సెక్రెటేరియట్, కవాడిగూడా పేరడైస్ టాకీస్, సికింద్రాబాద్ స్టేషన్.

ఇతరుల చూచి మనం దుశ్చర్యలకుదిగరాదు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

సమతపాక్షిక శక్తులతో ప్రతి భారతీయుడు పోరాడి మన జాతికి మన ప్రజలకు మన ప్రయోజనాలకు హాని కలుగకుండా చూడాలని ప్రధాని నెహ్రూ నేడు కోరారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ కరాచిలోని భారత హైకమిషనర్ కార్యాలయం ముందు జరిగిన సంఘటనలు తుమింపరానివని అన్నారు. అంతమాత్రాన అట్టి ఉద్రేకపూరిత చర్యలే ఇక్కడ గూడా జరుగాలని లేదని చెడును చెడుతో తుదముట్టించ ప్రయత్నించరాదని ఇందుకు మరొక ప్రత్యామ్నాయ పద్ధతిని చేపట్టాలని కోరారు. చెడుతో పోటీపడే తత్వాన్ని పెంపొందించుకోరాదని హెచ్చరించారు.

జబల్‌పూర్‌లో జరిగిన సంఘటనల ఖండిస్తూ ప్రధాని నెహ్రూ అట్టి సంఘటనలు మన నిర్మాణాత్మక కృషికి తుదకు మన పంచవర్ష ప్రణాళికలకు సహితం నష్టాన్ని కల్గించగలవన్నారు. జబ్బల్‌పూర్‌లోని సంఘటలకు ప్రతీకారంగా కరాచిలో కావాలని ప్రదర్శనలు భారత హైకమిషనర్ కార్యాలయంపై రాళ్ళు రువ్వడం జరుపబడిందని అట్టి సంఘటనలపై భారతీయులు కోపోద్రికులు కావడం సహజమని కాని వీరుగూడా అట్టి సౌజన్యరాహిత్య చర్యలకు దిగరాదని కోరారు. భారత ప్రభుత్వము ఈ విషయమై పాకిస్తాన్‌కు తీవ్రమైన ఆక్షేపణను పంపినదని జరిగిన నష్టానికి నష్ట పరిహారాన్ని కోరినదని శ్రీ నెహ్రూ తెలిపారు. మనను అగౌరవ పరచడానికి మరో దేశంలో ప్రయత్నం జరిగినప్పుడు మనకు బాధ కల్గినా మనం చేయగల్గిన చర్యలనే చేయుగలం కాని చెడుపనులకు పూనుకోలేమని అక్కడి సంఘటనలకన్నా మనదేశంలో జరిగేవానివల్లనే మనకు ఎక్కువ [illegible] చేకూరగలదన్నారు.

శ్రీ పంత్ ఆరోగ్యం

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

శ్రీ పంత్ ఆరోగ్యాన్ని గురించి యీరాత్రి 10 గంటలకు విడుదల చేయబడిన ప్రకటనలో ఇలా వుంది:—

శ్రీ పంత్‌జీ పరిస్థితి నిలకడగానే వుంది, ఇంతకుముందు ప్రకటన చేసిన సమయానికీ, ఇప్పటికీ ఆయన పరిస్థితిలో మార్పేమీ లేదు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వైద్యుల పేర్లివి:—

డాక్టరు పి.సి. ఛాండా, కర్నల్, ఎమ్.ఎన్.రావు, డాక్టరు పి. జైన్.

భారతదేశంలో మైనారిటీలకు రక్షణ

లేదని పాక్ అధ్యక్షుని ఆరోపణ

కరాచి, ఫిబ్ర 27

సింధులోని సుక్కూర్‌లో ప్రాంతీయ ప్రజాస్వామికుల సమావేశంలో పాక్ అధ్యక్షులు ఫీల్డుమార్షల్ ఆయూబ్ ఖాన్ ప్రసంగిస్తూ మధ్యప్రదేశ్‌లో జరుగుతున్నదానికి భారత దేశంసిగ్గుపడాలన్నారు. పాకిస్థాన్‌లో వలె భారతదేశంలో అల్పసంఖ్యాకులు రక్షింపబడటం లేదన్నారు.

మధ్యప్రదేశ్‌లో బీద ముస్లిములు హత్యచేయబడుతున్నారని వారిఇండ్లు అగ్నికాహుతి చేయబడుతున్నవని ఆయూబ్ ఖాన్ ఆరోపించారు.

మూడవ ప్రణాళికకు యు.ఎస్. సహాయం

న్యూయార్క్, ఫిబ్రవరి 27

భారతదేశపు మూడవ ప్రణాళికకు యు నైటెడ్ స్టేట్సు కనీసం 250 మిలియన్ డాలర్ల సహాయంచేయాలని పర్సివెల్ కెన్నెడీకి సలహాదార్లు సలహా ఇచ్చారు.

ఈ మొత్తం కాక భారత దేశానికి ఇతరవర్గాలద్వారా అందే సహాయము తలుపుకొని మూడవ ప్రణాళికాకాలంలో ఏడాదికి నెయ్యి మిలియన్ డాలర్లు అగి చేరవలె.

ఆంధ్రప్రదేశ్ సోషలిష్టు పార్టీ

హైద్రాబాదు, ఫిబ్రవరి 27

వచ్చే ఎన్నికలలో రాష్ట్రీయ సభయొక్క 20 స్థానాలకు ఆంధ్రప్రదేశ్ సోషలిష్టుపార్టీ పోటీ చేస్తుంది. నిన్నా నేడు జహీరాబాద్‌లో సమావేశమైన పార్టీ కార్యవర్గం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

బొగ్గురవాణాలోగల ఇబ్బందులు

వచ్చేజులైవరకు పరిస్థితి మెరుగు కాగలవని కేంద్ర రైల్వేల మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

వచ్చేజులైవరకుఇప్పటికన్నా రైల్వేలు పరిశ్రమలకై ఎక్కువ బొగ్గును చేరవేయగలవనిప్రస్తుత రవాణా సౌకర్యాల కొరతకు కేవలం రైల్వేలే బాధ్యత వహించాలని అనడంగూడా సరికావని కేంద్ర రైల్వేల మంత్రి జగజీవన్ రాం పేర్కొన్నారు.

రైల్వేబడ్జెట్‌పై రాజ్యసభలో మూడురోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ జగజీవన్ రామ్ రెండవప్రణాళికలో రైల్వేలకై నిర్వహింపవలసిన బాధ్యతల అది పూర్తి చేసిందని 51 మిలియన్ టన్నుల బొగ్గును రవాణాచేసిందన్నారు. దీనిలో ఉక్కుకర్మాగారాలకుకాక ఇతర వినియోగసంస్థలకై రవాణాచేయబడిన బొగ్గు 42 మిలియన్‌టన్నులు.

దేశపు వివిధప్రాంతాలలో బొగ్గు కొరత ఏర్పడినదంటే దానికి కారణం దీనివాడకం పెరగడమని బొగ్గువాడకానికి తగ్గట్టు దానిఉత్పత్తి రవాణా పెంచబడలేదని రైల్వేమంత్రి అభిప్రాయపడినారు. బొగ్గును దూరప్రాంతాలకు చేరవేయడం జరిగిందని రైల్వేలలో సామర్థ్యం ఏమాత్రము తగ్గలేదని శ్రీ జగజీవన్ రామ్ పేర్కొన్నారు.

పక్కార్ నగర్‌లో స్త్రీ దారుణ హత్య

నిజామాబాద్, ఫిబ్రవరి 27

పక్కార్ నగర్‌లో ఒక గుడ్డొంగ ఇంటిలో ప్రవేశించి రూపాయల ట్రంకును పట్టుకొని వెళ్ళు సమయమున నిద్రలోనున్న ఒక స్త్రీ అలికిడి విని వెంటనేలేచి పట్టలోయినది. కాని ఆ దొంగ ఆమెను చంపి పారిపోయినాడు. ట్రంకులో దాదాపు రెండువేల రొక్కము యున్నదని తెలియచున్నది. పోలీస్ వాండ్లు గట్టిగా దర్యాప్తు చేయుచున్నారు.

(మా విలేఖరి)

లాల్ బహాదుర్ శాస్త్రికి హోంపోర్టుఫోలియో

పత్ అనారోగ్యంవల్ల శాశ్వతాలికంగా

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

పండిత్ పంత్ అనారోగ్యకారణంగా కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి లాల్ బహాదుర్ శాస్త్రిని హోం పోర్టుఫోలియోను శాశ్వతాలికంగా చూడవలసినదిగా ప్రధాని శ్రీ నెహ్రూ కోరారు.

చిన్నతరహా పరిశ్రమల మహాసభ

మార్చి 12 న సనత్‌నగర పారిశ్రామిక వాడలో

హైద్రాబాదు, ఫిబ్ర 27

సనత్ నగర్‌లోని పారిశ్రామిక వాడలో మార్చి 12 వ తేదీన చిన్నతరహా పరిశ్రమల తొలి మహాసభకు కేంద్ర పరిశ్రమలమంత్రి మనూభాయి షా ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్రమంత్రి కొండా లక్ష్మణ్ ఈ సభకు అధ్యక్షతవహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

విశాఖ పట్టణం రేవు కార్మికుల సమ్మె

విశాఖ పట్టణం, ఫిబ్ర [illegible] క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడుతున్నారని 9 గ్యాంగులను సస్పెండ్ చేయగా విశాఖ పట్టణం రేవు కార్మికులు 520 మంది గతశనివారం సాయంత్రంనుండి పని మానివేశారు. ఈ సమ్మెవల్ల మూడు నౌకలనుండి సామానుదింపుట ఎక్కించుట ఆగిపోయినవి.

కరాచి విద్యార్థులపై లాఠీఛార్జి

కరాచి, ఫిబ్ర 27

దాదాపు పది వేల కరాచి విద్యార్థులు మార్షల్ లా అధికారులు విధించిన ఊరేగింపులు ప్రదర్శనల నిషేధాజ్ఞను ఉల్లంఘించగా పోలీసులు నేటి మధ్యాహ్నం వారిపై బాష్పవాయువును ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు.

భారత హైకమిషనర్ కార్యాలయంపై దాడి

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

కేంద్రఇంధనశక్తి మంత్రి మహిమద్ ఇబ్రాహిం 16 మంది పార్లమెంటు సభ్యులు మరికొందరు ముప్పది మంది ముస్లింలు సంయుక్తముగా విడుదల చేసిన ప్రకటనలో కరాచిలో భారత హైకమిషనర్ కార్యాలయంపై జరిగినదాడిని ఖండించారు.

ఐ. ఎ. ఎస్. కేడర్‌లో మహిళలు

శాసనసభలో ప్రశ్నలకు ముఖ్యమంత్రిసమాధానం

హైద్రాబాదు, ఫిబ్ర 27

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ కేడర్‌లో మహిళలను నియోగించే అంశం రాష్ట్రవిధాన సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల ప్రశ్నపరంపరలకు గురి అయింది. ఈ కేడరులో నియమితులైన మహిళల సంఖ్య, వారి వివాహాల విషయంలో యేమైనావిధి నిషేధాలు అమలు జరుపుతున్నట్లయితే వాటిని గురించి తనకు తెలుపుమని శ్రీ వెంకటరెడ్డి కోరారు. దానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యిచ్చిన జవాబులో కుమారి శ్రీ ఎం. ఎస్. రమేశ్ అనే ఒకే ఒకమహిళ యీకేడర్‌లో కలదని ఆమె నెల్లూరు జిల్లా గూడూరులో అసిస్టెంట్ కలెక్టర్‌గా వ్యవహరిస్తున్నదని చెప్పారు.

ఐ. ఏ. ఎస్. ఉద్యోగినులుగా నియమించబడ్డ మహిళలు వారు వివాహాలు చేసుకొన దలచితే పదవులకు రాజీనామా యిమ్మని కోరవచ్చు అది వారి అధికార నిర్వహణకు ప్రతిబంధకంగా రూపొందుతుందన్న భావముతో యీ షరతుపెట్టటం జరిగిందని ఆయన వివరించారు.

ఈ ఉద్యోగినులుగా వుండదలచిన స్త్రీలు వివాహితులు కారాదనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నదా అన్న మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ విధి నిర్వహణలో వారికి వివాహాలు ఆటంకాలుగా రూపొందుతాయన్న ఉద్దేశంతో ఉద్యోగానికి రాజీనామా పెట్టవలసిన అవసరం యేర్పడిందన్నారు.

దీనిని గురించి ఇంకా తెలుసుకొనుటకు సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన సమాధానంలో యీ విషయం కేంద్రప్రభుత్వానికి సంబంధించిందని ఆ నిబంధనలు 1954లో రూపొందించబడ్డాయని, కాలపరిస్థితులుమారినపుడు భారత ప్రభుత్వం యీ ఉద్యోగాల నియామకం విషయంలో వర్తింపచేస్తున్న నిబంధనలను (షరతులను) పరిశీలించ వచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సమితి కార్యదర్శి వ్యవస్థలో మార్పులు

ఈతరుణంలో వాంఛనీయము కాదని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

సమితి ప్రధాన కార్యదర్శి పదవి లేక ఆస్థానాన్ని ఆక్రమించి ఉన్న వ్యక్తిపై ప్రస్తుతం ఎట్టివివాదాన్ని లేవదీసినా అది ఐక్యరాజ్యసమితి పరిష్కరించవలసిన కాంగో నిరాయుధీకరణ లాంటి ప్రధానసమస్యల మరికొంత వెనక్కు నెట్టగలదని ప్రధాని నెహ్రూ నేడు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ వానిన లేఖలపై భూపేశ్‌గుప్త ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుసుకోదలువగా ప్రధాని పై విధంగా తెలిపారు.

శ్రీ నెహ్రూ తాము ఈలేఖలోని హంగాలనుగాని లేక భారతప్రభుత్వం వానికిపంపిన సమాధానాలగాని వెల్లడిచేయడంలేదని ప్రభుత్వం అనుసరించే విధానాన్నిమాత్రం స్పష్టంచేస్తున్నామన్నారు. ఐక్యరాజ్యసమితిని గాని కార్యదర్శి పదవినిగాని లేక ఆస్థానాన్ని ఆక్రమించిన వ్యక్తిని గూర్చిగాని ఇప్పుడు ఎట్టిమార్పులను తలపెట్టడం [illegible] చర్యలను వివరించారు. [illegible] తగ్గుతత చర్చింపబడటం [illegible] నన్నారు.

ప్రభుత్వోద్యోగులచే 'యూనిటీ డే' పరిగణన

హైద్రాబాదు, ఫిబ్ర 27

ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ అసోసియేషన్, హైదరాబాదు సెంట్రల్ యస్. జి. ఓ. ల సంఘము, ఆంధ్రప్రదేశ్ యస్.జి.ఓ.ల సంఘము, స్టేట్ టీచర్స్ యూనియన్, వాల్గవతరగతి ఉద్యోగుల సంఘపు సంస్థల ఆధ్వర్యమున రాష్ట్రంలోని యస్.జి.ఓ.లందరు ఫిబ్రవరి 27 "ఐక్యతా దినసము"గ ఆచరింపవలెనని ఆదేశించిన ప్రకారము రాష్ట్రంలో వివిధ ప్రదేశములలో నేడు యూనిటి డే జరుపబడింది.

రాజధానిలో సెక్రెటేరియట్ లాన్స్‌లో సుమారు వేయి మంది ఎస్. జి. ఓ.లు, ఉపాధ్యాయులు, వాల్గవతరగతి ఉద్యోగులు హాజరైన సభకు హైదరాబాదు సెంట్రల్ ఎస్.జి.ఓ.ల సంఘపు అధ్యక్షులు శ్రీ యన్. సురేంద్రనాథ్ అధ్యక్షత వహించారు. సెక్రెటేరియట్ సంఘపు కార్యదర్శి శ్రీ నారాయణరెడ్డి, హైద్రాబాదు సెంట్రల్ ఎస్.జి.ఓ.ల సంఘపు సంయుక్త కార్యదర్శి శ్రీ శాస్త్రి, రాష్ట్రోపాధ్యాయ సంఘపు జనరల్ సెక్రెటరి శ్రీ సి. రామయ్య, వాల్గవతరగతి ఉద్యోగి సంఘపు అధ్యక్షులు శ్రీ మురుగుజా తమ ప్రసంగములలో ప్రభుత్వం సంయుక్త డిమాండ్లను ఆమోదించి యితర రాష్ట్రాలకు ఆదర్శం కావలెనని ఉద్ఘాటించారు.

అనంతరము సెక్రెటేరియట్ సంఘపు అధ్యక్షులు శ్రీ హనుమంతరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని, రాష్ట్ర ఎస్. జి. ఓ.ల సంఘపు అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు బలపరుచగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

లిబియోపాల్డ్‌విల్లి రాష్ట్రములో లుమంబా దళాల ప్రవేశము

లిబియోపాల్డువిల్లి ఫిబ్రవరి 27

లిబియోపాల్డువిల్లి రాష్ట్రములోనికి లుమంబా అనుకూల సైన్యాలు ప్రవేశించాయని ఇవి లిబియోపాల్డువిల్లి నగరానికి తూర్పుగా 85 మైళ్ళ దూరములో ఉన్నాయని తెలుస్తున్నది.

నగరానికి పశ్చిమ బెంగాల్ గవర్నరు రాక

హైద్రాబాద్, ఫిబ్ర 27

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు నేడు ఢిల్లీ నుండి హైద్రాబాద్‌కు వచ్చినది. సోదరుడు డాక్టర్ ఎం. ఎస్. సూర్యను చూచుటకు వీరువచ్చారు. కొంతకాలముగా సూర్య జబ్బుపడి కోలుకొంటున్నారు. కుమారి నాయుడు కొన్నాళ్లు హైద్రాబాదులో ఉండగలరని భావింపబడుచున్నది.

ఒరిస్సాలో డా॥ మహతాబ్ మంత్రివర్గం రద్దు

భువనేశ్వర్, ఫిబ్రవరి 27

ఒరిస్సాలో డా॥ హరేకృష్ణ మహతాబ్ నాయకత్వాన యేర్పడిన మంత్రివర్గాన్ని యీనెల 25 వ తేదీ సాయంత్రం నుంచి గవర్నర్ రద్దుచేసినట్లు రాజభవన్ నుంచి అదేరోజున విడుదలైన ఒక ప్రకటనవల్ల తెలుస్తున్నది.

సుగంధద్రవ్యాలు, జీడిపప్పురకాల ప్రదర్శనం

కేరళలోని కోజికోడ్‌లో

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

కేరళరాష్ట్రంలో ఏప్రిలు 8నుంచి 9వరకు కోజికోడ్‌లో జరిగే నాలుగవ అఖిలభారత సుగంధ ద్రవ్యాలు జీడిపప్పు జాతుల ప్రదర్శనలో అనేక రకాల సుగంధద్రవ్యాలు జీడిపప్పు జాతులను ప్రదర్శించడం జరుగుతుంది.

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి యీప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తోంది. మేలిజాతి జీడిపప్పు, సుగంధద్రవ్యాల సాగును ప్రోత్సహించడానికి యీప్రదర్శనం ఉద్దేశించబడింది. ఉత్తమ ప్రదర్శకులకు అనేక నగదుబహుమతులతోపాటు నాలుగు వెండిట్రోఫీలుకూడా బహూకరించబడతాయి.

ప్రజాస్వామ్య సుస్థిరతకు ప్రజలు సైనికులవలె పనిచేయాలి

జనరల్ కె. ఎం. కరియప్ప హితవు

హైద్రాబాదు, ఫిబ్ర 27

ఎన్సిసిలో సాగుతున్న మూడు ధర్మసంస్థలకు చెందిన ప్రదర్శనములకు రెండవ రోజు కార్యక్రమాలను నిన్న సాయంత్రం జనరల్ కె. ఎం. కరియప్ప ప్రారంభిస్తూచేసిన ప్రసంగంలో సైనికులు నిర్వహించే కృషి దృష్ట్యా ప్రజాస్వామ్య పరిరక్షకులుగా పరిగణించబడతారని వీరమనసరించే దృఢభావాన్ని ప్రతిపౌరుడు గమనించి యుద్ధసమయంలోను శాంతి వాతావరణంలోను యెల్లవేళల ప్రజాస్వామ్య సుస్థిరతకు భంగం వాటిల్లకుండా చూడాలని సలహా యిచ్చారు.

భారత సాంఘిక సేవా సంస్థ శ్రీమతి రోడామిస్త్రీ యీ సంస్థల యేర్పాటుకు కృషి చేస్తున్నట్లున్నూ, భారతదేశానికి సేవచేసిన మౌంట్‌బాటన్ సతికి ప్రత్యేకంగా స్మారకచిహ్నం నెలకొల్పేందుకు సన్నాహాలు జరగటం ఆనందాన్ని యిస్తున్నదని ఆయన అన్నారు.

తర్వాత రీటా దేవి, బంజారాలాచే వివిధ రకాలైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనములు యివ్వబడినవి.

శ్రీమతి రోడామిస్త్రీ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

రైల్వే కాలిబాట వంతెన ప్రారంభోత్సవ వ్యవహారం

డోర్నకల్ మున్సిపల్ చైర్మెన్ వివరణ

మానుకోట ఫిబ్ర 27

డోర్నకల్ రైల్వే స్టేషన్ ఆవరణ సమీపంలో రైల్వే శాఖచే కొత్తగా నిర్మించబడిన కాలిబాట వంతెనను రాష్ట్ర పబ్లిక్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుచే ఆవిష్కరించి చేయుటకు అంగీకరించ వలసిందని సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటుకు ఒక లేఖ వ్రాసినట్లు డోర్నకల్ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ గంధి సత్యనారాయణ యిక్కడ మా విలేఖరికి తెలిపారు

న్యూయార్కు పత్రి

న్యూయార్కు	ఫిబ్రవరి 27
ప్రారంభం	32-09
ముగింపు	32-99

ఆసోసియేటెడ్ సిమెంట్స్ సంస్థ బోనస్సుల వివాదం

విచారణకు బొంబాయిలో త్రైపక్ష సభ్య సమావేశం

హైద్రాబాద్, ఫిబ్ర 27

దేశంలో వివిధ ప్రాంతాలందు నెలకొల్పబడ్డ ఆసోసియేటెడ్ కంపెనీ సంస్థలు 1956-57, 1957-58, 1958 59 సంవత్సరాలకు సిబ్బందికి యివ్వవలసిన బోనస్సుల విషయంలో యేర్పడిన వివాదం పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీనలీంమెర్చెంటు అధ్యక్షతన ఒక త్రైపక్ష సంఘాన్ని నియమించింది.

ఆసోసియేటెడ్ సిమెంట్స్ సంస్థకు దేశంలో ఉన్న 15 సంస్థలలో 2 ఇక్కడనే వున్నాయి. ఒకటి గుంటూరు జిల్లాలోను, మరి ఒకటి మంచిర్యాలలోను వున్నవి. ఈవివాదంలో 3 వేల మందికిపైగా సిబ్బందికి సంబంధమున్నది. ఈ త్రైపక్ష సంఘం 8 మూడేండ్లనుంచి తేలకుండావున్నాయి. వారు సమస్యను పరిశీలించి ముందు ప్రకటవలసి యున్నది. తగా ఏపెనీ. కార్మికుల పక్షాన అఖిలభారత సిమెంటు పరిశ్రమ కార్మికుల సంస్థ సిబ్బంది క్లెయిములస్టేట్ మెంటు అందచేస్తుంది. దీనినిబలపరుస్తూ కేంద్ర సంస్థకు సంబంధించిన ఆయా కార్మిక సంఘాలు స్వంతంగా సంఘ సభ్యులకు నివేదిక లందచేస్తాయి. కేంద్ర సంస్థ అధ్యక్షులు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి యిద్దరు న్యాయవాదుల సహకారంతో బొంబాయిలో త్రైపక్ష సభ్యసంఘం యెదుట కార్మికులపక్షాన వాదించడానికి హాజరవుతారని తెలుస్తున్నది.

మున్సిఫ్ కోర్టులో 75 న.పై. ల దావా

నాగర్ కర్నూల్‌లో

హైద్రాబాదు, ఫిబ్రవరి 27

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్ కర్నూల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో 75 నయాపైసలు బాకీ వసూలు చేసుకొనుటకు సివిల్ దావా దాఖలు చేయబడిందట. దీనిలో తాసిల్దార్‌ను కలెక్టర్‌ను ప్రతివాదులుగా చేర్చినట్లు తెలుస్తున్నది.

తాసిల్దారుకు కొన్ని రివెన్యూ రికార్డులు నకలు దరఖాస్తు పెట్టినపుడు కోర్టు రుసుం విషయంలో ప్రదేశ్ హైకోర్టు నిర్ణయించిన స్టాంపులకన్నా అదనముగా తన వద్దనుంచి రాబట్టు కోవటం జరిగిందని దీనిని దాఖల్ చేసిన స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రరావు పేర్కొన్నారు.

ఈ వ్యవహారం మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణకు నిలిచి వున్నది.

RESA RADIO

రేసా రేడియో షోరూమ్

"మూసీ మ్యూజికల్"

3/16, మౌంట్ రోడ్,

P. B. 3755, మద్రాసు-2.

ప్రకటన

1-4-1961 నుండి 31-3-1962 వరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అధికార ప్రాంతములో టోల్ టాక్స్ (బ్రష్ దారి) వసూలుహక్కును కంటోన్మెంటు కార్యాలయములో 4-3-1961 శనివారం ఉ॥ 11-0 గం॥ తిరిగి వేలం వేయబడును.

(సం) ఎన్. ఎస్. గిల్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాద్,
కన్‌టోన్‌మెంట్.

సికింద్రాబాద్,
25-2-61

అమ్మకము నకు

సికింద్రాబాద్, మారేడ్‌పల్లిలో రోడ్డు ప్రక్కనగల ఫ్లాటులో అధునాతన పద్ధతులలో నిర్మించబడిన రెండంతస్తుల అందమైన భవనము అమ్మకమునకు సిద్ధముగా నున్నది. బిల్డింగులో విశ్రాంతి, భోజన మరియు పడకలకు పెద్ద పెద్ద గదులు, స్నానశాలలు, గ్యారేజి గలవు. ఖాళీగాయున్నది.

సంప్రదించండి:

మెర్స్: జె. మూసా&సన్స్,
ఆక్షనీర్స్. ఫోన్: 6111.

శాలివాహన శకము 1883 క్రోధి నామ సం॥ సంక్రాంతి ఉత్తరాయణ పుష్యమాస ప్రత్యోరశి
సూ. 2-37 ఆశ్లే॥ 6-17
సూ.వ. 5-42 మే॥ 7-30 వరకు
(శాలివాహన శకము: 9-12-1882)
28-2-1961 మంగళ వారము

"అనఘ ధర్మార్థ కామంబులందు నొకట నర్థిం దగిలిన మానవుం డధముం డొకటి మాని వర్తించు నాతం డు మధ్యముండు నడపు నన్నింటి మత్తమ నాయకుండు."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 28

మంగళ వారము

మొదటి రెండు ప్రణాళికలు-ఆర్థిక ప్రగతి

ఈసారి రాష్ట్రపతి ప్రసంగము మీద పార్లమెంటులో జరిగిన చర్చ సందర్భమున సభ్యులు కొందరు ఆర్థికసమస్యలను గూర్చి ప్రస్తావించి యున్నారు. ఆర్థిక సమస్యలు అతి ప్రధాన మైనవి. ప్రతి పౌరునికి కడుపునిండ అన్నము, ఒంటినిండ బట్ట, నివసించుటకు వసతి ముఖ్యాతి ముఖ్యమైనవి. ఈ సదుపాయాలను కల్పించవలెననినచో దేశము పారిశ్రామికముగాను, వ్యావసాయికముగాను అభివృద్ధిజెంది, మన ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధమై, సుపటిష్ఠము కావలసి యుండును. ఈకార్యమును నెరవేర్చుటకు దేశములోని ప్రకృతి సంపదను పూర్తిగా వినియోగించుకొనవలసి యుండును; దానితోపాటు విదేశాల ఆర్థిక సహకారము, సాంకేతిక సహాయము గూడ అత్యంత ఆవశ్యకము. ఈకార్యక్రమము సక్రమముగా జరుగుట కొరకు నిర్ణీత పథకాలప్రకారము పురోగమించవలసి యుండును. ఆ పురోగమనము ప్రణాళికాబద్ధమై యుండుట అనివార్యము. కావుననే మనదేశాభివృద్ధి కార్యక్రమాలు పంచవర్ష ప్రణాళికల ద్వారా నిర్వహింపబడుచున్నవి.

అభివృద్ధి జెందిన యేదేశము గూడ పూర్తిగా తనకున్న సాధన సామగ్రిని మాత్రమే ఉపయోగించుకొని ముందడుగు వేయలేదు; ఇతర దేశాల సహాయమును స్వీకరించకపోయినచో ఆ దేశాలు యీనాడు ప్రపంచములో సర్వతోముఖాభివృద్ధి చెందిన దేశాలుగా నుండకపోయెడివని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఇంగ్లండు, అమెరికా దేశాల అభివృద్ధికి కొన్ని దశాబ్దాలకాలము పట్టినది. ఏబదినుండి నూరు సంవత్సరాల వరకు తీవ్ర కృషి గావించిన తరువాతగాని యీ దేశాలు స్వయం సమృద్ధము కాలేదు. స్వయం సమృద్ధ దశలో ప్రవేశించుటకు విదేశాల సహాయ సహకారాలు యీ దేశాలకు అభించిన సంగతి చరిత్ర తెలుపుచున్నది. అదే విధముగా రష్యా దేశానికి గూడ ఒకవిధమైన ఆర్థిక స్థాయి కలుగుటకు సుమారు అర్ధశతాబ్దము పట్టినది. రష్యాకు గూడ విదేశ సహకారము లభించిన సత్యమును ప్రసిద్ధమైనది. అందుచేత విదేశాల సహాయ సహకారాలను గూర్చి ఉలికిపడవలసిన ఆవశ్యకత లేదు.

ఇతర దేశాలతో పోల్చినప్పుడు, గడచిన పది సంవత్సరాలలో భారతదేశము గాంచిన అభివృద్ధి ప్రశంసనీయమై యున్నదనిచెప్పకతప్పదు. ప్రజాస్వామ్య విధానాలద్వారా భారతదేశము ఆర్థిక స్వయం సమృద్ధతను సాధించుటకు కృషిజేయుచున్నదను సత్యమును గూడ మనము దృష్టిలో నుంచుకొనవలసి యుండును. ప్రణాళికా బద్ధమైన ప్రగతిని ఆక్షేపించు విమర్శకులు యీ సత్యమును గమనించవలసి యుండును. మార్చి నెలతో రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి యగుచున్నది; ఒకటవ ఏప్రిల్ నుండి మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమగుచున్నది. ఈ పది సంవత్సరాలలో మనము అనేక కష్టాలను యెదుర్కొనవలసి వచ్చినది. మన మార్గములో ప్రతిబంధకాలను యెన్నిటినో మనముఅధిగమించవలసి వచ్చినది. ఈ పది సంవత్సరాల కృషిని గూర్చి ఆత్మపరీక్ష గావించుకొనినప్పుడు లోపములు గూడ కొన్ని గోచరించకపోవు. మానవ ప్రపంచములో లోపరహితమైన దేమియును లేదు. ఈ లోపాలు గమనించి, భవిష్యత్తులో మన కార్యక్రమాలను సక్రమముగా నిర్వహించుటకు మార్గాలను అన్వేషించవలసి యుండును.

కొందరు సభ్యులు గావించిన విమర్శలకు సమాధానము యిచ్చుచు, మన ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తమ ప్రసంగములో రెండు విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యము నిచ్చియున్నారు. ఇందులో మొదటిది పారిశ్రామిక, వ్యావసాయిక రంగాలలో జరిగిన అభివృద్ధి. మొదటి రెండు ప్రణాళికలలో భారీ పరిశ్రమలకు దృఢమైన పునాదులను నిర్మించుట జరిగినది. వ్యవసాయాభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళికలను అమలుగావించుటజరిగినది. తత్ఫలితముగా మన ఆర్థికవ్యవస్థలో సజీవమైన ప్రగతిప్రారంభమైనది. రెండవ దిరక్షణ ఉత్పత్తికి శాస్త్రీయ పద్ధతుల ప్రకారము మనకు కావలసిన వ్యవస్థలను యేర్పాటుచేసికొనుట జరిగినది. సైనికులకు కావలసిన ట్రక్కులు, వైమానిక దళానికి కావలసిన సాధన సామగ్రి, పరికరాలు మనదేశములో ఉత్పత్తి చేయుట జరుగుచున్నది. ఈ రెండు అంశాలు భవిష్యత్తులో మన దేశమున జరుగనున్న ఆర్థికాభివృద్ధిని చక్కగా సూచించుచున్నవి. విద్యా వైజ్ఞానికరంగాలలో గడచిన పది సంవత్సరాల యందు జరిగిన కృషి సాధారణమైనది కాదు. మొదటి రెండు ప్రణాళికలలో మనము సాధించిన అభివృద్ధిని, యితరదేశాలతో పోల్చినప్పుడు. అసంతృప్తి చెందవలసిన ఆవశ్యకత యేమియును లేదు. అందుచేత ద్విగుణీకృతోత్సాహముతో, యితోధిక శ్రద్ధతో, చిత్తశుద్ధితో భారత జాతి మూడవ ప్రణాళికలో అడుగుపెట్టుచున్నది.

కేంద్ర బడ్జెటు విశేషాలు

ఆకాశవాణి ద్వారా ప్రత్యేక వార్తా ప్రసారం

హైద్రాబాదు ఫిబ్ర 27

కేంద్ర బడ్జెటు విశేషాలను వివరించే ఇంగ్లీషు వార్తా ప్రసారాన్ని ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రం ఈనెల 28వ తేదీన సాయంత్రం 6-10 గంటలనుంచి 6-20 గంటలకు ఢిల్లీనుంచి తెలిపేస్తుంది. హైద్రాబాదు, విజయవాడ మీటర్లపై దీనిని వినవచ్చును.

ఈ నాడు తెలుగులో పారిశ్రామిక వార్తలు, గ్రామస్థుల కార్యక్రమం సాయంత్రం 6-20 లకు హైద్రాబాదు, విజయవాడ మీటర్లపై ప్రసారం చేయబడతాయి.

రు.50 లక్షల పెట్టుబడితో ఖనిజాభివృద్ధి సంఘం

రెండు వారాలలో అస్తిత్వంలోకి రాగలదని ముఖ్య మంత్రి వెల్లడి

హైద్రాబాద్, ఫిబ్ర 27

ఆంధ్రప్రదేశ్ నందలి ఖనిజ సంపదలను పరిశోధించుటకు ఉద్దేశింపబడిన ఖనిజాభివృద్ధి సంఘం రు 50 లక్షల ప్రాథమిక పెట్టుబడితో యింకో రెండు వారాలలోఅస్తిత్వంలోకి రానున్నట్లు నేడు శాసన సభ ప్రశ్నోత్తర సమయమున ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

తలపెట్టబడిన యీ సంఘము డైరెక్టర్ల బోర్డులో కొందరు భూతత్వ నిపుణులు కూడ ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు.

గరిమెన పెంటలో రాగి లభ్యం

నెల్లూరు జిల్లా గరిమెనపెంట, దాని పరిసరాలందు 10 మైళ్ళ విస్తీర్ణములో రాగి లభించునట్లు విదితమైందని, చిత్తూరు జిల్లా, ఉదయగిరి తాలూకా పేమూర్, నరసింగాపురములందు కూడ యీ ఖనిజం లభించనున్నట్లు తెలిసిందని శ్రీ వేమయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

గరిమెన పెంట ప్రాంతమును 1959-60 లోనే సర్వే చేయుటకు ఆరంభింపబడిందని, సర్వే నివేదిక అందిన తర్వాతనే అచట ఎంత ఖనిజం లభించునో, ఎట్టి ఖనిజం లభించునో తెలియగలదని ఆయన తెలిపారు.

పార్వతీ పురము నీటి పథకం

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురము నీటి సరఫరాకు రు. 12-70 లక్షల ఖర్చు అంచనాతో ఒకపథకము ఆమోదింపబడిందని ముఖ్యమంత్రి శ్రీ గున్నయ్యకు సమాధాన మిచ్చారు.

ఇంతవరకు యీ పథకం క్రింద రెండు సర్వీస్ రిజర్వాయర్లు, నీటి పంపకం పద్ధతి, 75 పబ్లిక్ నల్లాలు పూర్తి చేయబడినవని, వీటికి రు. 6.76 లక్షలు ఖర్చు అయినదని, 1961 జూలై నెల వరకు ప్రజలకు నీరు లభ్యం కాగలదని ఆశింపబడుచున్నదని శ్రీ సంజీవయ్య తెలిపారు.

గ్రామాధికార్లు- వారిహక్కు

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి శ్రీ బాగారెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ గ్రామాధికార్ల వంశపారంపర్య హక్కును రద్దుచేసి వారిపాలే ప్రభుత్వోద్యోగులను చేయ[illegible] నియమించు విషయమై ప్రభుత్వము యేనిర్ణయమూ చేయలేదన్నారు.

వరంగల్‌లో ఓవర్ బ్రిడ్జి

కాజీపేట, విజయవాడ రైల్వే దారిపై వరంగల్‌లో ఓవర్ బ్రిడ్జి కొరకు రు. 2.5 లక్షలు మంజూరు చేయబడినవని, దానికై చేయబడిన అంచనా మొత్తం రు. 4 లక్షలని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీ టి. హయగ్రీవాచారికి తెలిపారు.

"ఈ పనికి అయ్యే మొత్తం ఖర్చులో 72 న్నర శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. మిగతా 27న్నర శాతం వరంగల్ పురపాలక సంఘం భరించాలి. కేంద్ర ప్రభుత్వము దీనికై యేమీ ఖర్చుపెట్టదు. రోడ్డును కలుపుటకు కావలసిన భూమిని స్వాధీన పరచుకొనుటకు రు. 50,000 పరిహారము ఇవ్వాలి; రైల్వే అధికారులు సిద్ధం చేయు వివరాలతో కూడిన నివేదిక అందిన తోడనే 27న్నర శాతము ఖర్చు విషయంలో వరంగల్ పురపాలక సంఘం అనుమతి పొందిన పని యీ సంవత్సరమే ప్రారంభింపబడుతుంది." అనికూడ శ్రీ అల్లూరి చెప్పారు.

బస్‌రూట్ల జాతీయీకరణ

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ మునికన్నయ్య ప్రశ్నకుప్రత్యుత్తరమిస్తూ ముందు చేయనున్న బస్‌రూట్ల జాతీయీకరణ కార్యక్రమ విషయమై రోడ్డు రవాణా కార్పొరేషన్ తుది నిర్ణయము చేయలేదని కనుకనే నెల్లూరు, చిత్తూరు జిల్లాల బస్‌రూట్లు యెప్పుడు జాతీయము చేయబడేది యిప్పుడు చెప్పలేమని అన్నారు.

విజయవాడ విద్యాశిక్షణ కళాశాల గుర్తింపును ఉపసంహరించుటకు గల కారణాలను మంత్రి శ్రీ నాగిరెడ్డికి తెలుపుతూ కళాశాల నిర్వహణలో విద్యాశాఖ డైరెక్టర్ యెక్కోలోటుపాట్లను గమనించాడని, గుర్తింపునకు కావలసిన స్వల్పవిషయాలను కూడ పాలకవర్గము సమకూర్చ లేకపోయిందని, అందుకొరకు తగినంత వ్యవధి ఇచ్చినా లాభము లేకపోయిందని చెప్పారు.

హైద్రాబాదు సహకార అపెక్స్ బ్యాంకు

హైద్రాబాద్ సహకార అపెక్స్ బ్యాంకుకు తెల్లింపబడిన వాటాధనము

శ్రీదయాళ్‌పై కసవుబు ఆరోపణలు

న్యూయార్క్, ఫిబ్ర 27

కాంగో రిపబ్లిక్‌లో అంతర్యుద్ధాన్ని ప్రోత్సహించు చున్నాడని, ప్రత్యర్థి సైన్యాలు యుద్ధమునకు తలపడునట్లు చేయుచున్నాడని సమితి ప్రత్యేకప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్‌పై ప్రెసిడెంటు జోసెఫ్ కసవుబు ఆరోపణలు చేశాడు. నిన్న ఇచటికి అందిన యీ జాబు మొన్ననే అందబడినది. కసాయినందలి లులూబర్గు ఫిరంగి దళంపైకి రాకుండా స్టాన్‌లీవిల్లీవిప్లవకారులను నిలుపుటకు సమితి యెట్టి చర్య తీసుకోలేదని కూడ కసవుబు ఆరోపించారు. అంతేకాకుండా వారి సేనలను ఇకేలాకు రాకుండ సమితి సేనలు అరికట్టాయట.

పై విషయాలవలన శ్రీదయాళ్‌ను గాని, అంతర్జాతీయ సమితిని గాని నమ్మజాలమని శ్రీకసవుబు వ్రాశారు. కాంగోనందు పరిస్థితిదిగజారిపోకుండా బాధ్యతలను గుర్తించి లులూబర్గు, ఇకేలానుండి విప్లవకారులను తరిమివేయుటకు సమితి చర్య తీసుకోవాలని ఆయన కోరాడు. ప్రస్తుతము స్టాన్‌లీవిల్లీ విప్లవకారులు ఇకేలాను ఆక్రమించుకున్నారనికూడ ఆయన వ్రాశాడు.

కాంగో అధికారులు కసాయిలో సైనిక చర్యలను ప్రారంభించినారని శ్రీ దయాళ్ సమితికి లేఖవ్రాశాడు- ఆ లేఖను ప్రస్తావిస్తూ అది నిరాధారమయిన వార్తఅని కసవుబు తెలిపారు. లియోపాల్డువిల్లీ ప్రధాని జోసెఫ్ ఇలియో శ్రీ దయాళ్‌కు ఒకలేఖను వ్రాస్తూ 6 గంటలలో లులూబర్గు నుండి విప్లవకారులను తరిమి వేయాలని కోరాడట. అలాకాకున్న తమకు తామే బాధ్యతలను స్వీకరించాల్సి వస్తుందని హెచ్చరిక చేశారు. కాని ఎట్టిచర్య లేకుండగనే ఆ అరుగంటల వ్యవధి దాటిపోయింది.

కలకత్తా కాగితాల మిల్లు యంత్రాల ఫ్యాక్టరీకి బ్రిటన్ సహాయం

లండన్, ఫిబ్ర 27

[illegible]లను తయారుచేసే యంత్రాల ఉత్పత్తి కర్మాగార మొకటి కలకత్తాలో [illegible]కానికి అవసరమయ్యే యంత్రాలను స్కాట్లెండ్‌లోని బెర్ ట్రామ్స్ లిమిటెడ్, ఎర్నెస్టు స్కాట్ అండ్ కంపెనీ. జేమ్స్ బెర్ ట్రామ్స్ అండ్ సన్స్ అనే సంస్థలు తయారు చేస్తున్నవి. ఇందుకు ఈ మూడు సంస్థలూ కలిసి ఒక ఇంజనీరింగ్ సంస్థను నెలకొల్పినవి. ఈ సంస్థ తరపున భారత ప్రభుత్వంతో తుది సంప్రదింపులు జరిపేందుకు బెర్ ట్రామ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జాన్ కిడ్ త్వరలో భారతదేశానికి రానున్నారు. కలకత్తాలో ఇదివరకటి గోతాల మిల్లులలో ఒక దానిని ఈ ఇంజనీరింగ్ సంస్థ భవనంగా మార్చే పని దాదాపు పూర్తి కావచ్చినది. కాగితాలను తయారు చెయ్యడానికి ఉపయోగపడే యంత్రాల ఉత్పత్తి కొద్ది నెలలలో కలకత్తాలో ప్రారంభమవుతుంది.

1960 సెప్టెంబరు 30న రు.57.40లక్షలు ఉండిందని, అదేసమయమున బ్యాంకు రు. 901.90 లక్షలు ఋణము తీసుకొనుటకు పిలుపు కలిగి యుండిందని, 1959-6 లో తెలంగాణా యందలి కేంద్ర బ్యాంకులకు యీ బ్యాంకు రు 3,63,51.791 అడ్వాన్సులుగా యిచ్చిందని మంత్రి శ్రీ చంద్రమౌళి శ్రీ బాగారెడ్డికి ప్రత్యుత్తరమిచ్చారు.

శ్రీ బాగారెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ సిటీ సివిల్ న్యాయస్థానాల నిర్మాణమునకు ప్రభుత్వం రు. 6 లక్షలు మంజూరు చేసిన మాట వాస్తవమేనని, భవనాల నిర్మాణమునకు స్థలమును ఎన్నుకొను విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆయన చెప్పారు.

1960-61 లో హరిజనులకు గృహనిర్మాణ స్థలాలను సమకూర్చుటకు సాంఘిక సంక్షేమ డైరెక్టర్ శ్రీ కాకర్ఖండిల్లాకు రు. 1,25 00 మంజూరు చేశాడని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ గున్నయ్యకు తెలిపింది.

పొగాకు కార్మికుల వేతనాలు

పొగాకు ఫ్యాక్టరీలందు పనిచేయు కార్మికుల కనీస వేతనములను రివైజ్ చేయు విషయంలో సలహా ఇచ్చుటకు ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమించిందని, సంఘము అన్ని విషయాలను పరిశీలించి సిద్ధం చేసిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని. ప్రస్తుతం ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో యుందని శ్రీ నాగి ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ టి. రామచంద్రారెడ్డి తెలిపారు.

వ్యక్తిత్వాన్ని శక్తిని పెంపొందించేది స్వచ్ఛంద సేవ

ఉద్యమస్థాయిని ప్రశంసిస్తూ లేడీ పావెల్ ఉద్ఘాటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 26

బాల బాలికలకు సంబంధించిన స్వచ్ఛంద సేవోద్యమము యొక్క తత్వము వారి వారి సుగుణాలను అభివృద్ధి చేసుకొనుట ద్వారా వ్యక్తిత్వాన్ని శక్తిని, బుద్ధిబలాన్ని యినుమడింప చేసుకొనుటకు తోడ్పడుటమేనని పరబ్జు షిఫ్ గైడ్ లేడిబాలెన్ పావెల్ ఉద్ఘాటించారు.

రాజభవన్‌లో నిన్న ఉదయము జరిగిన విలేఖరుల సమావేశములో లేడిపావెల్ చేసిన ప్రసంగములో భారతదేశమందు యీ వుద్యమము అందుకొన్నస్థాయి గమనార్హమని, ఇది చాలసంతృప్తి కరముగా వున్నదని పేర్కొంటూ తమ హర్షాన్ని ప్రకటించారు.

ఉన్నత స్థానాలనధిష్టించిన ప్రముఖ నాయకుల అమూల్య సలహాలతో సేవ యొక్క ఉదాత్త ప్రస్ఫుటం కాగలదని ఆమె అన్నారు.

బెంగుళూరులో జరిగిన స్వచ్ఛంద సేవకుల సదస్సులో తాను పాల్గొన్నానని చెబుతూ ఇలాంటి ఏర్పాటు చేయటములో యీ ఉద్యమములో పాల్గొంటున్న వివిధ ప్రాంతాలకు చెందిన సేవకులను అర్థము చేసుకోవానికి వీలేర్పడుతుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ అక్కడ నిర్వహించిన కార్యక్రమాలను వాటి తీరును వివరించారు. బాలికల గైడ్ స్వచ్ఛంద సేవా ఉద్యమాలద్వారా ప్రపంచ రాజ్యాలలో శాంతిని సుహృద్భావాన్ని నెలకొల్పడానికి వీలేర్పడుతుందని యిందు పాల్గొంటున్నవారు ఉన్నత పథాన్ని అధిరోహించడానికి అవకాశముందన్నారామె.

భారత్ స్కౌట్సుగరల్ గైడ్స్ ఆహ్వానము దృష్ట్యా లేడిపావెల్ ఈ దేశం సందర్శించడానికి వచ్చారు. ఢిల్లీలో దేశ రిపబ్లిక్ ఉత్సవాలను లేడీపావెల్ తిలకించారు. చండీఘర్, ఆగ్రా, కలకత్తా, జైపూర్, బొంబాయి, పంచ్ మర్హి ప్రాంతాలలో పర్యటించి అక్కడ జరిగే ఉద్యమ కమిషనర్ల సమావేశాలకు హాజరైనారు.

భారత గైడ్ల కమిషనర్, శ్రీమతి లక్ష్మీ ముజుందార్, రాష్ట్రకమిషనర్ శ్రీమతి ఇడ్. ఆర్. రంజి విలేఖరుల గోష్ఠిలో లేడిపావెల్‌తో వున్నారు.

శ్రీ గోవింద్ మాలవ్యా ఎం. పి. అస్తమయం

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

శ్రీ గోవింద మాలవ్యా ఎమ్. పి. ఇచట విల్లింగ్టన్ నర్సింగ్ హోంలో నేటి ఉదయము మరణించారు.

కాలేయ వ్యాధికి గురియైన శ్రీ మాలవ్యా గత రెండు రోజులనుండి వైద్యశాలలో చికిత్స పొందుచుండిరి.

పండిత్ గోవింద్ మాలవ్యా (59) కీ. శే. పండిత్ మదన్ మోహన్ మాలవ్యా పుత్రులు, తండ్రివలెనే వీరు కూడ గొప్ప సంస్కృత పండితులు.

శ్రీ మాలవ్యా 1902 సెప్టెంబరు 14న జన్మించారు. వీరి విద్యాభ్యాసం సంస్కృత పాఠశాల, అలహాబాద్ పాఠశాల, బనారస్ హిందూ విశ్వవిద్యాలయములందు సాగినది. 1920 నుండి స్వాతంత్ర్య సమరములందు పాల్గొన్నందుకు 8పర్యాయాలు జైలు శిక్ష విధింపబడినారు. 1930లో ఏ. ఐ. సి. సి. 1932లో అఖిలపక్ష యూనిటీ కాన్ఫరెన్సు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ పదవిని నిర్వహిస్తూ 1948లో దానికి వైస్ ఛాన్సలర్ అయ్యారు. వీరు రాజ్యాంగ నిర్మాణసభ సభ్యులుగ, తర్వాత ప్రాంతీయ పార్లమెంటు సభ్యులుగ పని చేశారు. 1957లో ఉత్తర్‌ప్రదేశ్ నందలి సుల్తాన్‌పూర్ నియోజకవర్గము నుండి లోకసభకు ఎన్నుకోబడినారు.

ఆగస్టు 14-15అర్ధరాత్రి రాజ్యాంగ నిర్మాణసభ సభ్యులు ఒకరు లేచినిలచి స్వాతంత్ర్యోదయ శంఖారావము చేశారు సభవారందరు చూతురుగదా ఆయన శ్రీ మాలవ్యాజీయే. మాలవ్యాజీ మంచివ్యక్త. అన్ని ముఖ్య చర్చలందు పాల్గొనేవారు.

శ్రీ మాలవ్యా శుద్ధ శాకాహారి కావటముచేత కాలేయములో యేర్పడిన వ్యాధితో బాధపడుతున్నప్పటికి దానినినిహరించే (లివర్ ఎక్స్ట్రాక్ట్) ఔషధాలను సేవించడానికి సమ్మతించలేదు ఆయనకు భార్య, ఒక మొగ పిల్లవాడు, 7 గురు ఆడపిల్లలు కలరు.

రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నెహ్రూ, కేంద్రమంత్రులు, లోకసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, పార్లమెంటు సభ్యులు, శ్రీ మాలవ్యా గృహానికి వస్తే ఆయనను తుదిసారిగా దర్శించి తమ శ్రద్ధాంజలులను ప్రకటించారు.

26 వ ఛాంపియన్ హాకీ క్రీడోత్సవాలు

హైద్రాబాదులో తొలిరోజు వివరాలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 27

అఖిల భారత జాతీయ హాకీ 26 వ ఛాంపియన్ క్రీడా పోటీలు మొదటి ఆట నిన్న యిక్కడ ప్రారంభమైనది. దీనిలో 6 గోలులతో ఒరిస్సా జట్టు ఓడిపోయింది. రెండవ ఆటలో పాల్గొన వలసిన కేరళ జట్టు ఆట విరమించినందున ఆంధ్రప్రదేశ్ జట్టు క్రీడ సాగించలేకపోయింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ పోటీలను ప్రారంభించారు. ఆటలు ప్రారంభమైనప్పటినుంచి ఆంధ్రా జట్టు ప్రత్యర్థి జట్లు ముందు తన ఆధిక్యతను ప్రదర్శించింది. మొదటి ఆటలో చేసిన గోలులలో మూడింటిని శ్రీ ఉమాపతి పూర్తిచేశారు. ఆయనతో కలసి క్రీడలలో పాల్గొన్న ఆబ్రహాం, మెక్ బ్రిడ్జి ప్రభృతులు యీ రాష్ట్ర జట్టు మొదటి ఆటలో విజయాన్ని సాధించడానికి కారణభూతులైనారు. దీనిలో యీ క్రింది జట్లు పాల్గొన్నాయి.

హైద్రాబాదు జట్టులో పాటిల్, నిసార్ దక్షిణామూర్తి, సత్యనారాయణ, విన్‌సెంట్ (జూనియర్) మహ్మద్ (సీనియర్) కరమత్, మెక్‌బ్రిడ్జి, ఆర్. ఆబ్రహాం, ఉమాపతి, పెంటయ్యలు వున్నారు. ఒరిస్సా జట్టులో నిరంజన్ బెహురా, ఆర్. థామస్, కె. సి రావ్, ఎల్. సురిన్, ఎన్. రమణరావు, యం. కెన్నెడి, ఎ ఎస్. మహదేవన్, దర్శన్‌సింగ్, ఎన్. కొండలరావు బి. పాట్నాయక్, హెచ్. థామస్‌లు కలరు.

మంత్రి పదవికి శ్రీ పళ్లంరాజు రాజీనామా

ఇంతవరకు అంగీకరింపబడలేదని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాదు, ఫిబ్రవరి 27

రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ పళ్ళంరాజు రాజీనామా విషయం యింతవరకు యెట్టి నిర్ణయం చేయబడలేదని, పదో ఒక నిర్ణయానికి రాగానే ప్రకటన చేయబడుతుందని నేడిచట విలేఖరులతో మాట్లాడుచు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు.

శ్రీ పళ్ళంరాజు రాజీనామా ఒకటి, రెండు రోజుల్లో అంగీకరింపబడనున్నట్లు కొన్ని పత్రికలందు ప్రచురించబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోబడుట తోడనే శ్రీ పళ్ళంరాజు రాజీనామాను ఇచ్చారు. వీరు కాంగ్రెస్ నందలి రెండు వర్గాల అంగీకారంతో గత డిసెంబర్ 4 న కాంగ్రెస్ అధ్యక్షులుగ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఖమ్మంజిల్లాకు రావలసిన భవనాల గ్రాంట్లు

విద్యాశాఖ మంజూరు చేయలేదని జిల్లా పరిషత్ ప్రతినిధి వెల్లడి

ఖమ్మం, ఫిబ్రవరి 27

రాష్ట్ర విద్యాశాఖ ఖమ్మం జిల్లాలో 1960-61 కి సంబంధించిన భవనాలకు గ్రాంట్లను మంజూరు చేయలేదని, యిక్కడ పైన్సు లేబొరేటరీల నెలకొల్పే విషయంలో కూడ అంతే జరిగిందని జిల్లా పరిషత్‌కు చెందిన అధికార ప్రతినిధి ఒకరు యిక్కడ వెల్లడించారు. రాష్ట్రంలోని ఆంధ్ర మిగిలిన తెలంగాణా ప్రాంతాలకు చెందిన జిల్లాలకు చెందిన విద్యా సంస్థలు భవనాలు నిర్మించుకొనుటకు డబ్బు కేటాయిస్తూనే వున్నదని, యీజిల్లా బడుగు ప్రాంతంగా గుర్తించ బడుచున్నప్పటికి గ్రాంట్లు మంజూరు చేయక

అఖిల భారత విద్యుత్ ప్రసార వ్యవస్థ

తృతీయ ప్రణాళికలో సుమారు రు. 17 లక్షల కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

దేశంలోని రాష్ట్ర విద్యుత్ ప్రసార సంస్థలను ఒకదానితో ఒకటి కలపడం ద్వారా, ప్రాంతీయ విద్యుత్ ప్రసార వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు తృతీయ ప్రణాళికా కాలంలో సుమారు రు. 17 లక్షలు కేటాయించనున్నారు.

కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంస్థలో ఉండుకు ఒక శాఖను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవిద్యుత్ మండలులూ, పబ్లిక్ విద్యుత్ సరఫరా సంస్థలూ, కార్పొరేషనుల సహకారంతో యీ శాఖ పని చేస్తుంది- అఖిల భారత విద్యుత్ ప్రసార వ్యవస్థను ఏర్పాటు చేయడంవల్ల దేశానికంతకూ అదనంగా లాభాలు కలుగుతాయి.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల విద్యుత్ప్రసార సంస్థలను కలుపుతూ దక్షిణాదికంతకూ ఒకే విద్యుత్ ప్రసారవ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సమగ్రమైన పరిశీలన ఇది వరకే పూర్తయింది.

కరాచిలో భారత హైకమిష్నర్ కార్యాలయంపై దాడి

ఇస్లాంమత విరుద్ధమైనదని శ్రీ అన్సర్ హార్వానీ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

మొన్న భారత హైకమిష్నర్ కార్యాలయంపై కరాచీలో ప్రదర్శకులు జరిపిన దాడిని గూర్చి శ్రీ అన్సర్ హార్వానీ ఎమ్. పి నిన్న ఇచట ఒక ప్రకటన చేస్తూ సైనిక పాలన కలిగి ప్రజాస్వామ్యమని చెప్పుకొనబడుచున్న పాకిస్తాన్ దేశమందలి తమతోటి మహమ్మదీయ సోదరులు ఇస్లాంమత విరుద్ధమైన చర్యలందు పాల్గొన్నందుకు భారతదేశమందంతటా మహమ్మదీయులు విస్మయం చెందారని అన్నారు.

"జబ్బల్ పూర్ లో జరిగిన దుస్సంఘటనను కేవలం భారతదేశ ప్రజల గృహ విషయాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యము నందుండు పౌర హక్కులను పాకిస్తాన్ నందువలెకాక భారత దేశమందలి మహమ్మదీయులందరు కలిగియున్నారు. వారి హక్కులను పరిరక్షించుకొను బాధ్యత వారికి తెలుసు. తమ గృహ విషయాలందు విదేశీయుల జోక్యాన్ని వారు సహించరు. పాకిస్తాన్‌లో జరిగిన సంఘటనలను భారత మహమ్మదీయులు నిరసిస్తూన్నారని పాకిస్తానీయులు, అచట ప్రభుత్వం తెలుసుకోవాలి. భారత హైకమిష్నర్ కార్యాలయంపై దాడిచేయుట ఇస్లాంమత విరుద్ధంగాను, స్నేహరహితమైనట్టిదిగాను భారత దేశ మహమ్మదీయులు భావిస్తున్నారు." అని ఆ ప్రకటనలో ఉంది.

శ్రీ ఎ. ఎమ్. తారిఖ్ ఎమ్. పి. (కాశ్మీర్) కూడ పాకిస్తానీయుల చర్యల పట్ల తమ తీవ్ర నిరసనను తెలుపుతు ఒక ప్రకటనచేశారు.

కాంగో ప్రధాని మృతికి పౌరుల సభలో సానుభూతి ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్ర 27

శ్రీ సి. పి. సారథి అధ్యక్షతన యిక్కడ జరిగిన ఒక పౌరసభలో కాంగో రిపబ్లిక్ ప్రధాని పాట్రిస్ లుముంబా ఆయన అనుచరులు దారుణహత్యకు గురిఅయి, అసువులు బాసినందుకు సంతాపము తెలుపుతూ సానుభూతి తీర్మానం చేయబడింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన ప్రసంగంలో భారత ప్రభుత్వం కాంగోలో సాగుతున్న అంతరుత్థానికి సహకరించేందుకు సైనిక బలగాలను పంపరాదనిఅన్నారు. ప్రజలకు పాలకులకు మధ్య యేర్పడ్డ కలతల దృష్ట్యా పోరాటం సంభవించిందని ఆయన చెప్పారు. తర్వాత శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు మాట్లాడారు. శ్రీ కె. గోపాలరావు వందన సమర్పణ చెప్పారు.

పార్టీ చిహ్నంతో కాంగ్రెస్ వాదుల అభ్యర్థన

నగర పాలక సంఘ ఎన్నికల సందర్భంలో

వరంగల్, ఫిబ్ర 27

త్వరలో యిక్కడ జరుగనున్న పట్టణ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయగోరు కాంగ్రెసువాదులకు పార్టీ చిహ్నాన్ని యివ్వవలసిందనీ యిక్కడ నిన్న జరిగిన ఒకసమావేశంలో రాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థిస్తూ తీర్మానించబడిందని తెలుస్తున్నది. సమావేశానికి స్థానిక కాంగ్రెసు ప్రముఖులు శ్రీ చెరుకు కాంతయ్య, యం. రామానుజాచారి మొదలైనవారు కార్యకర్తలు హాజరైనారని పట్టణకాంగ్రెసు కార్యదర్శి సమావేశానికి అధ్యక్షత వహించారని తెలుస్తున్నది.

తెలుగు గ్రంథాలకు బహుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్ర 27

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఈ దిగువ పేర్కొన్న రచయితలకు ఒక్కొక్కరికి రూ. 500 ల చొప్పున అదనపు బహుమతులను ఇస్తున్నట్లు ప్రకటించింది.

"సాహిత్యాన్ని ప్రోత్సహించే" భారత ప్రభుత్వ పథకాన్ని అనుసరించి ఆధునిక గ్రంథ రచయితలకు జరిపిన సప్తమ పోటీ ఫలితాలివి.

"రెట్టు-రేమ", "ఆపద్బాంధవులు" అనే తెలుగు గ్రంథాల రచయితలు శ్రీయుతులు టి. రామచంద్రరావు, సామాజ్యం శ్రీనివాసరావులకు ఈ బహుమతులు లభించాయి. మిగతా 8 బహుమానాలు హిందీ, బెంగాలీ, ఒరియా రచయితలకు లభించాయి.

వివిధ భారతీయ భాషలలో వ్రాతప్రతులను బహుమతులకై పరిశీలన కొరకు పంపబడిన గ్రంథాలకు ఒక్కొక్క దానికి రూ. 500 ల చొప్పున 89 బహుమానాలను విద్యామంత్రిత్వశాఖ త్వరలోనే ప్రకటించనున్నది. ఒక గ్రంథాన్ని కొనడానికి మాత్రమే ఆమోదించబడింది. బదవ పథకము క్రింద ఈ 40 గ్రంథాలుకాక అర్హమైన గ్రంథాలకు ఒక్కొక్క దానికి రూ. 500 ల చొప్పున అదనపు బహుమతులు కూడా ఇవ్వబడుతాయి.

పంచాయత్ సంఘాల ఎన్నికలు

నాగపురి అధ్యక్షులుగ శ్రీ రాం లింగయ్య ఎన్నిక

హైద్రాబాదు, ఫిబ్రవరి 27

జనగామ తాలూకా నాగపూరి గ్రామ పంచాయతీకి యిటీవల జరిగిన ఎన్నికలలో యీక్రిందివారు 10 స్థానాలకు ఎన్నికైనారు. శ్రీయుతులు సముద్రాల రామలింగయ్య, వడ్ల బ్రహ్మయ్య, కేశవరెడ్డి, దేవనబోయిన నర్సయ్య, గుర్రాల నర్సయ్య, విట్ట ఎల్లయ్య, ఉడ్డేమరి చంద్రయ్య, కొమ్ము వెంటయ్య, యర్రంవిశ్వయ్య, రాజన్‌గారి పోచయ్య ప్రభృతులు.

ఈ నెల 14 న జరిగిన పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలో శ్రీయుతులు సముద్రాల రామలింగయ్య వడ్ల బ్రహ్మయ్యలు గెలుపొందారు.

తుమ్మలగూడెం

ఈ నెల 21 న రామన్నపేట తాసిల్దార్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు జరిగిన ఎన్నికలలో శ్రీ భూతం యిస్తారి సర్పంచ్‌పదవికి ఎన్నికైనారు. తర్వాత ఉపసర్పంచ్ ఎన్నిక జరిగింది.

[illegible]ఘనపురం

పసరపర్తి [illegible]లూకా అశ్వఘనపురం పంచాయతీ [illegible]న్నికలు జరిగాయి. యీ క్రింద[illegible]రు 10 స్థానాలకు ఎన్నికైనారు. శ్రీయుతులు బండార్ లక్ష్మణ్, సోన్నాతి రాములు, మల్కాపురం రామచంద్రరావు, డి. చిన్నయ్య, దేశికాచారి అంజనగిరి, పెన్న గోపాల్, శ్యాము లక్ష్మీనారాయణ అశ్రమైనోధిన్, రామిరెడ్డి, నాగయ్య (హరిజన రిజర్వు) సభ్యులు.

తర్వాత అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో సోన్నాతి రాములు గుప్తా ఎన్నికైనట్లు ప్రకటించబడింది. శ్రీ మల్కాపురం రామచంద్రరావు వీరితో ఎన్నికలో పోటీ చేశారు. తాసిల్దార్ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు.

కల్యాణంపేట

ఎల్లారెడ్డి తాలూకా కల్యాణంపేట పంచాయతీకి అధ్యక్షపదవికి ఈనెల 16న జరిగినఎన్నికలలో శ్రీ ఎస్. లచ్చాగౌడ్ ఎన్నికైనారు. శ్రీ సుంకి కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా గెలుపొందారు.

ఇంగుర్తి పంచాయతీ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక

నెల్లికుదుర్ పంచాయతీ సమితికి చెందిన ఇంగుర్తి పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులకు యీ నెల 21 న జరిగిన ఎన్నికలలో శ్రీ కె. ఎల్లారెడ్డి, శ్రీ. యాకూబ్ రెడ్డి యెన్నికైనారు

కంప్యూటర్లకు సమాచారం నిల్వపెట్టే "మెమరీ డ్రమ్"

న్యూయార్కు, ఫిబ్ర 27

గ్రేట్ నెక్. న్యూయార్కు రాష్ట్రం స్పెరిగైరోస్కోప్ కంపెనీ ఒక చిన్న జ్ఞాపక యంత్రాన్ని (డ్రమ్) రూపొందించింది. ఈ యంత్రం దాని కంప్యూటరుకు ఎంతైనా సమాచారాన్ని సేకరించి నిల్వచేయగలదు ఎనిమిది పౌన్లు బరువుగల ఈ యంత్రాన్ని అంతరిక్ష వాహనాల కంప్యూటర్లకు ఉపయోగించవచ్చునని ఈ కంపెనీ ప్రతినిధి ఒకరు అన్నారు. ఇది కొన్ని సంవత్సరాలుగా నమ్మకంగా పనిచేస్తుంది. ఇందులో ఆరు అంశాల దాకా ఉండవచ్చును. ఇప్పుడున్న డ్రమ్‌లో నూ ఇన్ని అంశాలు పెట్టటానికి వీలులేదు. ఇది ఎక్కువకాలం పనిచేయగలదనటానికి కారణం డ్రమ్ తిరగటానికి బాల్ బేరింగ్‌కు బదులు గాలిని వాడటమే.

ప్రభుత్వ ఋణాలకై మున్సిపాలిటీల అభ్యర్థన

హైద్రాబాదు, ఫిబ్రవరి 27

మున్సిపల్ సరిహద్దులలో దుమ్ము లేవని రోడ్లను నిర్మించేందుకు రాష్ట్ర నిధుల నుంచి ఒక లక్ష రూపాయలు ఋణం మంజూరు చేయవలసిందని మల్కాజ్‌గిరి పట్టణ పురపాలక సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

ఖమ్మం మున్సిపాలిటీ

ఈ మాదిరి రోడ్లనే తన సరిహద్దులలో నిర్మించేందుకు 150 వేలు అప్పు యిమ్మని రాష్ట్రప్రభుత్వాన్ని ఖమ్మం మున్సిపాలిటీ కోరింది. సాలూరు పురపాలక సంఘం తన ప్రాంతంలో నీటి సరఫరా పథకం అమలు పరచడానికి అయ్యే ఖర్చు భరించడానికి వీలుగా రూ. 60 వేలు, నెల్లూరు మున్సిపాలిటీ నీటి సరఫరా సీరములకు 2లక్షలు అప్పుమంజూరు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

గతఅక్టోబర్‌లో తుఫాన్ వల్ల 14,174 మంది మృతి

తూర్పు పాకిస్తాన్‌లో సంభవించినట్లు వెల్లడి

చిట్టగాంగ్, ఫిబ్ర 27

గత అక్టోబర్ మాసంలో తుఫాను వలన తూర్పు పాకిస్తాన్‌లో 14,174 మంది చనిపోయినట్లు నిన్న అధికారికంగా ప్రకటింపబడింది. ఈతుఫాన్‌కు చిట్టగాంగ్ జిల్లా మిక్కిలి గురిఅయింది. అచట 9,600 మంది చనిపోయారని తూర్పుపాకిస్తాన్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ ఆజంఖాన్ తెలియజేశారు.

చంద్రుని ద్వారా అమెరికా, ఆస్ట్రేలియాల మధ్య టెలిఫోన్ సంభాషణ

వాషింగ్టన్, ఫిబ్ర 27

నేషనల్ ఎయిరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) డిప్యూటి డైరెక్టర్ హ్యూడైడెన్ ఆస్ట్రేలియా మంత్రిల్లో ఒకరికి చంద్రుడు ద్వారా టెలిఫోనులో శుభాకాంక్షలు పంపించారు.

ఫిబ్రవరి 10 వ తేదీ మధ్యాహ్నం ఆ అమెరికా అంతరిక్ష సంస్థ అధికారి వాషింగ్టన్‌లోని తన ఆఫీసులోనుంచి ఆస్ట్రేలియాలోని పూమేరాలో నాసా మినిట్రాక్ స్టేషన్ ఆఫీసులో కూచున్న ఆస్ట్రేలియా సమ్మేళన మంత్రి ఆనరబుల్ ఎలెన్‌హార్వామ్ లో సంభాషించారు.

డైగ్రెడెన్ పంపిన సందేశం కొలిఫోర్నియాలోని గోల్డ్ స్టోనుకుచేరింది అక్కడి నాసా శాలూకు శక్తిమంతమైన డీప్-స్పేస్ ట్రాన్స్‌మిటర్ దానిని చంద్రుని ద్వారా ఊమెరాకు పంపింది. 4,55,662 మైళ్ళదూరం ఆ సందేశం పయనించటానికి 2.5 సెకండ్ల కంటే తక్కువ పట్టింది.

అంతరిక్షంలో లక్షలాది మైళ్ళ దూరంలో ఉన్న విషయాలను కనిపెట్టగల కొత్త 80-అడుగుల రేడియో అంటెన్నాను ఆస్ట్రేలియన్ పత్రికల వారు సందర్శించిన సందర్భంలో డైగ్రెడెన్ ఆస్ట్రేలియన్ మంత్రితో ప్రసంగించారు.

డైగ్రెడెన్ తన సందేశంలో "ఈ చంద్రలోకం ద్వారా పయనించే సందేశమూ, అటుపిమ్మట జరిగే సహకార పరిశోధన, మానవులు ఎక్కడ ఏమారు మూలన ఉన్నా వారిని స్నేహితులుగా చేసేటందుకు సాంకేతిక విజ్ఞాన ప్రగతికి సేవ చేయగలదని తెలియజెబుతవి" అని ఆశించారు.

దానికి సమాధానంగా హార్వామ్ ఆ సమస్య "అంతర్జాతీయ శాస్త్రీయ ప్రకృతికి నిజంగా చక్కటి ఉదాహరణ" అన్నారు.

చంద్రుడి ద్వారా సందేశాలు పంపటం, అందుకోవటం అమెరికా నౌకాదళం ఎప్పుడో సాగించింది. పదేళ్ళకితమే అమెరికాలో రెండు ప్రదేశాల మధ్య తొలి రాడార్ సందేశాన్ని చంద్రుడు ద్వారా పంపించింది. అయినా స్పుయర్ నూటికి నూరుపాళ్లు అధారపడే రిఫ్లెక్టర్ శాకపోవటంచేత నౌకాదళం చంద్రగ్రహం ఉపయోగం పట్ల శ్రద్ధ వహించింది.

విమాన చోదక అభ్యాసకులకు స్కాలర్ షిప్‌లు

హైద్రాబాద్, ఫిబ్ర 27

1961-62 సంవత్సర మధ్యకాలములో హైద్రాబాదుప్లయింగ్ క్లబ్‌లో చేరి విమానాలు నడపటంలో శిక్షణ పొందే అభ్యర్థులకు స్కాలర్ షిప్పులు యివ్వడానికి రాష్ట్ర విద్యుత్వం నిశ్చయించింది. ఇందులో చేరగోరువారు ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి విమాన యోక విషయాలలో శిక్షణ పొంది వాటిని అవగాహన చేసుకొనే యువకులను ప్రోత్సాహపరిచేందుకు యీ స్కాలర్ షిప్పు యివ్వనంకల్పించింది.

'నాగినిజన్' టి ఎస్టేట్‌పై నాగుల దాడి

జోర్హాట్, ఫిబ్రవరి 27

జోర్హాట్ సబ్ డివిజన్ సరిహద్దునందలి "నాగినిజన్ టి ఎస్టేట్ భూములపైకి మొన్న పెక్కుమంది నాగజాతివారు వచ్చి ఆ ప్రాంతములు నాగాభూ ప్రాంతములని అంటూ ఎస్టేట్‌కు చెందిన అడవి భాగాన్ని చాలావరకు కొట్టివేశారని అధికార వర్గాలద్వారా సమాచారమందింది.

టి ఎస్టేట్ మేనేజర్ దురాక్రమణదారులను వెడలనడిపి శాంతిని కాపాడుటకు తక్షణమే సైనిక సహాయము నర్థించాడని కూడ తెలిసింది.

సిబ్‌సాగర్ నాగా పర్వతాల సరిహద్దు ప్రాంతములోకి పెక్కుమంది నాగులు చేరుచున్నారట. అందు చాలామంది రాజబరి, దఖన్ పొంగ్రా మార్కెటు స్థలాలందు ప్రవేశించి బత్యమును, పశువులను సమకూర్చుకొనుచున్నారని కూడ సమాచార మందినది.

నగరంలో థియేటర్ల ముందు సినీ టిక్కెట్లు అమ్మే 10మంది అరెస్టు

సుల్తాన్‌బజార్ పోలీసు అధికారులచే

హైద్రాబాదు, ఫిబ్ర 27

థియేటర్ల బయట యెక్కువ ధరకు సినిమా టిక్కెట్లు అమ్ముకొనే 8 మందిని నిన్న సుల్తాన్‌బజారు పోలీసు ఉద్యోగులు నిర్బంధంలోకి తీసుకొన్నారు. మొన్న కూడ యిదే నేరంపై యిద్దరిని అరెస్టు చేయటం జరిగింది నగర పోలీసు చట్టం 76 (2) సెక్షన్ క్రింద వీరందరిపై కేసులు పెట్టబడినవి.

కొత్తవి, మంచివి సినిమాలు నగరములోని థియేటర్లలో విడుదలయ్యే సమయంలో యిలాంటి సంఘ విద్రోహులు సినిమా టిక్కెట్లను నల్లబజారు రేట్లకు అమ్ముకునే వ్యాపారంయే ఆటంకం లేకుండా సాగుతున్నదని దీనిని నిరోధించవలసిందని పౌరుల నుంచి విజ్ఞప్తులు అధికార్లకు వచ్చాయని తెలుస్తున్నది.

కాందిశీకుల సహాయార్థం ఆంధ్రకు 20 వేలు కేటాయింపు

హైద్రాబాదు, ఫిబ్ర 27

పశ్చిమ పాకిస్తాను నుంచి కాందిశీకులుగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన వారికి సాయపడేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం 70 వేలు రూపాయలు విద్యా వైద్య సాంస్కృతిక సంస్థలకు కేటాయించింది.

సంస్థలకు భవనాలు ఖరీదుచేయడానికి యిచ్చే గ్రాంట్లను కలుపుకొని వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్థుల విలువలు కట్టి యీ ఆర్థిక సహాయం మంజూరు చేయటం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో యీ సహాయం ఒకే ఒక సంస్థ పొందింది. కేంద్ర ప్రభుత్వ పునరావాస శాఖ 8.19 కోట్ల రూపాయలు దేశ వ్యాప్తంగా వివిధ సంస్థలకు ఆర్థిక సహాయం చేసింది.

ఖట్మండుకు లార్డుహోం ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

బ్రిటిష్ విదేశీయాంగ కార్యదర్శి లార్డుహోం నిన్న ఉదయం ఖట్మండుకు ప్రయాణమై వెళ్ళారు. ఆయన యిచట ఉన్న ఒక రోజులో శ్రీ నెహ్రూతో సంభాషించారు.

విమాన కేంద్రంలో విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ తాను ప్రపంచ విషయాలను గూర్చి శ్రీ నెహ్రూతో సంభాషించినట్లు లార్డు హోం తెలిపారు.

లావోస్ వెలుపల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సమావేశం జరుపాలని యీ మధ్య రష్యా చేసిన సూచన విషయం నెహ్రూతో చర్చించారా అని ప్రశ్నించగా దాని విషయం, కాంగో విషయం కూడ శ్రీ నెహ్రూ తో చర్చించానన్నారు. శ్రీ నెహ్రూ కామన్వెల్తు రాజ్యాల సమావేశంలో పాల్గొను నిమిత్తం లండన్ వెళ్ళినపుడు మళ్ళీ చర్చించనున్నట్లు కూడ లార్డు హోం తెలిపారు.

ఎలిజబెత్ రెరాడి నేపాల్ పర్యటనలో ఆమెనను సరించుటకు లార్డు హోం అచటికి వెళ్ళారు.

కేరళ పి. ఎస్ పి. అధ్యక్షులుగ తాను పిళ్ళై తిరిగి ఎన్నిక

ఎర్నాకులం, ఫిబ్రవరి 27

కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం తాను పిళ్ళై అత్యధిక మెజారిటీతో తిరిగి నిన్న కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులుగ ఎన్నుకోబడినారు. శ్రీ తానుపిళ్ళకు 479, ఆతని ప్రత్యర్థి శ్రీ పి. ఎం. మహమ్మదుకు 95 ఓట్లు వచ్చాయి.

మార్చిలో వరంగల్ జిల్లా ఉపాధ్యాయ మహాసభలు

వరంగల్, ఫిబ్ర 27

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము వరంగల్ పరిషద్ శాఖ కార్యవర్గము అత్యవసర సమావేశము హనుమకొండలోని రాజరాజనరేంద్రాంధ్ర గ్రంథాలయములో ఫిబ్రవరి 21న జరిగినది. పరిషద్ శాఖ అధ్యక్షులు శ్రీ వి. సుబ్బారావుగారు అధ్యక్షత వహించిరి. మార్చి నెల 9, 10 తేదీలలో వరంగల్లో జరుగవలసియున్న జిల్లా మహాసభలను హనుమకొండలో జరుపుటకు కార్యవర్గము ఏకగ్రీవముగా నిర్ణయించింది బడ్జెట్ మరియు కార్యక్రమములను ఆమోదించనైనది.

మొదట కార్యదర్శి శ్రీజగదీశ్వర్ రావుగారు మహాసభలకు సంబంధించిన వ్యవహారములను ఇతర సంస్థాగత వ్యవహారములను వివరించిరి. తర్వాత ఈ మధ్యనే అకస్మాత్తుగా దివంగతులైన శ్రీ వి. ఎస్. కృష్ణాగారి ఆకాల మృతి పట్ల జిల్లా కార్యవర్గము తమ సంతాపమును సూచించుచూ తీర్మానించెను. "వీరి మృతి మన విద్యారంగమున కెంతయోహానికలిగించినద"ని కార్యవర్గము భావించుచూ వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేసెను. మూడవ తీర్మానములో రాష్ట్ర సంఘ కౌన్సిల్ భోనగిరిలో ఆమోదించిన తీర్మానమును ధృవపరచుట జరిగినది.

జిల్లా ఉపాధ్యాయ మహాసభలను డా॥ శ్రీ దేవి ప్రిన్సిపాల్ ఉమెన్స్ కాలేజ్ హైద్రాబాద్‌గారు ప్రారంభిస్తున్నారు. స్థలమార్పును ఉపాధ్యాయులు గమనించాలని కార్యకర్తలు మహాసభలు దిగ్విజయమగుటకు అర్థిక ముఖంగాను అన్ని విధాలాను తోడ్పడాలని కార్యదర్శి కోరుచున్నారు.

14 వ సంయుక్త వారం
ఎన్. ఎ. టి. వారి
శ్రీ సీతారామ కళ్యాణమ్
కమల్ - హైద్రాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-45, 9-30 గం॥
7 వ వారం:
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
8 వ వారం:
అశోక్ - నిజామాబాద్
—తస్టుఇండియా విడుదల.
(Trupix)

14 వ సంయుక్త వారం
ఎ. వి. ఎమ్స్
బిందా
(హిందీ)
తా॥ బాలరాజ్ సహోని, పర్మిందర్, జగ్‌దీప్, డేవిడ్, విజయశాంతి, ఓంప్రకాష్, మినోముంతాజ్.
ప్రభాత్
హైద్రాబాద్
శ్రీకాయ్ టాకీస్
బొల్లారం.
2 ఆటలు: 6-15, 9-30.
—కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.
[Bahar.]

బహుమతి బాండ్ల
3 వ డ్రా
1965 సంవత్సరపు 5 సంవత్సరముల ఉచిత వడ్డీ బహుమతి బాండ్ల యొక్క రు. 100/- విలువగల "తి" వరుసలు మరియు రు. 5/- విలువగల "ఎ. ఇ." వరుసలలోగల బహుమతుల 3 వ డ్రాను హైద్రాబాద్ పబ్లిక్ గార్డెన్ లోని జుబ్లీహాల్ నందు 1-3-1961 బుధవారం ఉ॥ 10-0 గం॥ జరుపబడును.
ఇతర కేంద్రములకు కేటాయించిన వరుసల గురించి, యీ సందర్భమున ప్రభుత్వముచే యివ్వబడిన ప్రకటనను చూడగలరు.

నేటి రాత్రి — నేటి రాత్రి
బి. వి. ప్రొడక్షన్స్
మాయామచ్ఛీంద్ర
(తెలుగు)
ఇంట నగరములలో ప్రతిచోట యీ చిత్రమును గురించియే చెప్పుకొనుచున్నారు.
పుణ్యక్షేత్రాలు:- పూరి, రామేశ్వరం, మధుర, గేవాకలర్‌లో
నిర్మాత:- పులపర్తి అప్పారావు, దేగల, పరిపూర్ణ.
రహత్ — చిత్రా — లక్ష్మి
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
2 ఆటలు: 6-30, 9-30.
—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల. (Sri Krishna

నేటి రాత్రి — నేటి రాత్రి
పి. ఎస్. వి. పిక్చర్స్:
విప్లవ వీరుడు
(తెలుగు)
తా: అంజలీదేవి, జెమినీగణేశన్, కమలాలక్ష్మణ్, ఎమ్. ఎన్. రాజన్,
సాగర్ — మనోహర్ — శ్రీనివాస ప్యాలెస్
హైద్రాబాద్ — సికింద్రాబాద్ — వరంగల్
ఆటలు: 6-00. & 9-30.
(Trupix). —ఈస్టుఇండియా విడుదల.

8 వ సంయుక్త వారము!
ప్రభాత్స్:
ఎక్ ఫూల్-చార్ కాంటే
సంగీతం: శంకర్ జైకిషన్.
తా: సునిల్ దత్, వహిదా రెహమాన్, జానీవాకర్, డేవిడ్, ధుమల్, రషీద్ ఖాన్.
లిబర్టీ — ప్రకాష్ — ప్యారడైజ్
బషీర్ బాగ్ — మంగల్ హాట్. — సికింద్రాబాద్
ఆటలు: 6-30 మరియు 9-30.
(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

13 వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి
వెలుగు నీడలు
తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, గిరిజ, రంగారావు, రేలంగి, జగ్గయ్య.
దీపక్- హైద్రాబాద్ — సెలెక్ట్- లాలాగూడ
ఆటలు: 6-0, 9-30. — ఆటలు: 3-0, 6-15, 9-30.
(Nima) —నవయుగ రిలీజ్.

అజీర్ణ బాధను మీ వ్యాపారానికి అడ్డు రానియ్యకండి



హ్యూలెట్స్ మిక్శ్చర్
భోజనానంతరం అజీర్ణాన్ని నివారించి
కలిగే కడుపు నొప్పిని
పూర్తిగా పోగొడుతుంది

కడుపులో మంటపుట్టించే అమ్లములనుంచి రక్షించి కడుపు నొప్పిని అతి శీఘ్రంగా తగ్గిస్తుంది. ప్రపంచ మంతటా 80 ఏళ్లబట్టి డాక్టర్లు సిఫారసు చేస్తున్నారు.

పిల్లలకు: పిల్లల కడుపునొప్పులకుకూడా హ్యూలెట్స్ మిక్శ్చర్ దివ్యంగా పనిచేస్తుంది.

అతిగ్ధ నిరోదనాలతో నల్లమందు కలసిన హ్యూలెట్స్ మిక్శ్చర్ వాడండి.

సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A, వైయవ్వనాయక్ స్ట్రీట్, మద్రాసు-3

JWT-CJH-1126

నవభారత నిర్మాతలు:

పరిశ్రమలలో సృష్టికర్తలు

బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో అపోహమైన శ్రద్ధాసక్తులు, ప్రతిభ ప్రదర్శించినందుకై గౌరవింపబడిన కార్మికులలో ఎం. పి. వైరిస్వామి ఒకడు. ఉద్యోగంలో చేరినరికి ఇతనికి పూర్తి అనుభవం లేనేలేదు. అయితే ఇతనిలో మూర్తీభవించివున్న చొరవ, పట్టుదల మొదలైన నలకణాలు పల్లె, అనతికాలంలోనే పనిముట్ల తయారీలో ప్రవీణత సంపాదించాడు.

టెలిఫోను ఎక్స్‌చేంజిలకు సంబంధించిన మీటర్లలో వుపయోగానికై సంక్లిష్టపూరితమైన ఒక స్ప్రింగును విదేశాలనుండి దిగుమతి చేసుకొనవలసిన పరిస్థితి ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌కి ఎదురైంది. ఈ స్ప్రింగును తామే స్వయంగా తయారుచేయడానికి ప్రయత్నించ నారంభించారు. వైరిస్వామి తన చాతుర్యమంతా ప్రదర్శించి, విడిభాగాలకు సంబంధించిన స్థిర వస్తువు నొకదానిని తయారుచేయడంలో సఫలీకృతుడయ్యాడు. ఇందుమూలంగా స్ప్రింగు దినసరి వుత్పత్తి పదింతలకు పెరిగింది; అమూల్యమైన విదేశ ద్రవ్యం ఆదా చేయడానికి వీలైంది.

వైరిస్వామి వంటి వుత్తమ కార్మికులు దేశం శీఘ్రగతిని పారిశ్రామికాభివృద్ధి సాధించేటట్టు చేయడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. నవభారత నిర్మాణ కృషిలో ఎంతో సహాయపడుతున్నారు.

సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం "అలీవిల్లా" 6-3-655 సోమాజీగూడ
హైదరాబాద్ (ఆం.ప్ర.) తేదీ 31-1-1961

ప్రకటన

రిగువ వ్యవహారముల చర్చించుటకు సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ యొక్క 21వ వార్షిక సర్వసభ్య సమావేశమును హైదరాబాద్, సోమాజీగూడలోగల "అలీవిల్లా" నెం. 6-3-655 కంపెనీ రిజిష్టర్డు కార్యాలయములో 24-2-1961 శుక్రవారం సా॥ 4-0 గం. జరుపబడునని ఇందు మూలమున తెలియజేయనైనది.

(1) 1960 జూన్ మాసముతో అంతమైన ఆర్థిక సంవత్సరమునకు కంపెనీ డైరెక్టర్ల రిపోర్టు మరియు తనిఖీ లెక్కల పరిశీలించుట.

(2) డివిడెండ్లు, మామూలు వాటాలపై డివిడెండ్లు తీర్మానించుట.

(3) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 122 ఆర్టికల్ ప్రకారము రిటైరగుచున్న ఖాన్ బహద్దూర్ సి.బి. తారాపూర్ వాలా మరియు శ్రీ. అరవింద్ నరోత్తమ్ పేట్ లస్థానే డైరెక్టర్ల నియమించుట మరియు వీరు తిరిగి ఎన్నికకు అర్హులు

(4) ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు ఆడిటర్ల నియమించి వారి వేతనము నిర్ణయించుట.

ప్రస్తుతపు కంపెనీ ఆడిటర్లు మెసర్స్: ఎస్. బి. బిలిమోరియా అండ్ కంపెనీ, చార్టర్డ్ అకౌంటెంట్స్, హైదరాబాద్, రిటైరగుచున్నారు తిరిగి నియమకమునకు అర్హులు.

ప్రత్యేక వ్యవహారములు

(5) కంపెనీ డైరెక్టరుగా శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి నియామకమును పరిశీలించుట.

వీరు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క నెం. 114 ఆర్టికల్ మరియు కంపెనీల చట్టపు 230 సెక్షను ప్రకారము కంపెనీ డైరెక్టర్లలోర్డునే వార్షిక సర్వసభ్య సమావేశపు తేదీవరకు కంపెనీ అడిషనల్ డైరెక్టరుగా, కార్యాలయ నిర్వహణకు నియమించబడియున్నారు. శ్రీ కె. విజయ భాస్కర రెడ్డిగారిని కంపెనీ డైరెక్టరుగా నియమించుటకు వార్షిక సర్వసభ్య సమావేశమునకు తన ఉద్దేశ్యమును ప్రతిపాదించు సూచన తెలుపుచూ ఒక కంపెనీ సభ్యుని నుండి నోటీసు వచ్చి యున్నది.

వీరి అమూల్యమైన సలహాను ఉపయోగించుకొనుటకై శ్రీ వి విజయ భాస్కర రెడ్డిగారి నియామకము కంపెనీకి అత్యంత లాభదాయకము గనుక బోర్డు సమక్షమున ఈ విషయము పరిశీలనకు వుంచుటకు నిశ్చయించనైనది.

(6) రిగువ ప్రత్యేక తీర్మానములను అవసరమనిపించే యెడల మార్పులుచేసి కాని లేక యథాప్రకారముగాని ఆమోదించుటకు పరిశీలించబడును.

(I) షెయిర్హోల్డర్ చే అంగీకరించబడి, ఆమోదపు సంతకము చేయబడి సమావేశమునకు హాజరు పరచిన కంట్రాక్టు ముసాయిదాకు సంబంధించి యున్న దానిలో పేర్కొనబడిన నిబంధనలు, షరతులపైన కంపెనీచే లేక కంపెనీ వస్తువుల అమ్మకము, కొనుట లేక సప్లయి చేయుటకు 30-7-1961 నుండి అమలు పరచి మరో 5 సంవత్సరముల కాలమునకు యీ కంపెనీ మేనేజింగ్ ఏజంట్లయొక్క అసోసియేట్ కంపెనీ అయిన కంపెనీ మరియు నిర్వహణకు కేంద్ర ప్రభుత్వ మోదము ననుసరించి కంపెనీ తరపున డైరెక్టర్ల నియమించి, అధికారము యివ్వబడునని ఇందుమూలమున తీర్మానించనైనది. పైన పేర్కొనబడిన ప్రకారము కేంద్ర ప్రభుత్వ మంజూరీలో పేర్కొనబడిన ఏవయిన మార్పులు కోరుట, నిబంధనల సూచించుటను బట్టి డైరెక్టర్లు మరియు కంపెనీ అసోసియేట్ పేపర్ మిల్స్ లిమిటెడు మధ్య ఒప్పందం ప్రకారము ఏవయినమార్పులను బట్టి పైన పేర్కొనబడిన కంట్రాక్టు ప్రవేశమునకు మరియు నిర్వహణకు కంపెనీ తరపున డైరెక్టర్ల ఆమోదించి నియమించ బడుననికూడా తీర్మానించనైనది.

కంపెనీ వాటా పుస్తకము 17-8-61 నుండి 24-8-61వరకు రెండు రోజులు కలిపి మూసియుంచబడును.

బోర్డు అనుమతిన
సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ తరపున
పి. ఎల్. భండారి, సెక్రెటరీ.

నోటు:- (1) కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరయి వోటు చేయవచ్చును. మరియు తన తరపున సమావేశమునకు వచ్చి వోటు చేయుటకు ప్రాక్సీని నియమించుకోవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడయి వుండనవసరము లేదు.

(2) 1961 మార్చి 24వ తేదీవరకు కంపెనీ సభ్యుల పుస్తకములో వున్నట్టి వాటాదార్లకు డివిడెండ్లు మంజూరయినప్పుడు 2-5-1961 లోపు చెల్లించబడును.

(3) 1956 కంపెనీల చట్టము 173 సెక్షనులో కోరిన ప్రకారం వివరణాత్మకమయిన జాబితాను కంపెనీ వాటాదార్లకు పంపించనైనది.

చిట్ టెండర్ నోటీసు

నెం. 584 ఎం. తేదీ 4-2-1961

1. కర్నూలు జిల్లా రామభద్రునిపల్లె గ్రామ సర్వేలో పోలేరు యొక్క పాయకు అడ్డంగా రిజర్వాయర్ బండ్ను నిర్మించే పనికి సీలు వేసిన టెండర్లు కావలెను. టెండర్లను అనంతపురం సర్కిలు, ప.వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు తమ కార్యాలయంలో మార్చి 6 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరిస్తారు.

2. టెండరు వివరాలనూ, షెడ్యూల్స్, ప్లానులు మొదలైన వాటితో సహా నిర్ణీత దరఖాస్తు ఫారములను, అనంతపురం సర్కిలు ప.వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయంలో మేనేజరు వద్ద నుంచి నెట్టు ఒకటికి అమ్మకం పన్నుతో సహా రు. 15-8-0 న.పై.ల చెల్లించి 26-2-61 తేదీ లగాయతు 4-3-61 తేదీ వరకు ఎన్నడైనా పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు

3 టెండరుతోపాటు బయనా ధనం డిపాజిటుగా రు. 9,000.00 ల మొత్తాన్ని డిపాజిటు చేయవలసి వుంటుంది. ఈ మొత్తం చెల్లింపు పద్ధతికి సంబంధించిన వివరాలు టెండరు పత్రాలకు జతపరిచిన సమగ్ర టెండరు ప్రకటనలో ఇవ్వబడినవి. కాల్ డిపాజిటు రశీదులు, సేవింగ్స్ సర్టిఫికెట్లు బయనాధనం డిపాజిటు క్రింద స్వీకరింపబడవు.

4. ప్రతి టెండరుతోపాటు, ఇన్కమ్టాక్స్ అధికార్ల నుండి 5-3-61 వ తేదీ తరువాత పొందిన ఆదాయపు పన్ను వెరిఫికేషను సర్టిఫికెటును జతపరచవలసి వుంటుంది ఆ ప్రకారం వుండని టెండర్లు పరిశీలింపబడవు.

5. టెండరు, కంట్రాక్టుల పద్ధతి ప.వ. శాఖ యొక్క కె 2 తరహా.

(సం.) హెచ్. అహ్మద్ కబీర్ ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ప.వ శాఖ అనంతపురం సర్కిలు, అనంతపురం.

Edited, printed and published by N. Narotham Reddy [illegible] for the Golconda Publication Ltd [illegible] Printing Press Hyderabad (A. P.)

నగర వార్తలు

ఉపాధ్యాయ సంఘం స్థాపన

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సికింద్రాబాదు శాఖ ప్రారంభోత్సవం ఈ నెల 24వ తేదీన యిక్కడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. ఎ. శేషాచారి అధ్యక్షతన జరిగింది శాసన సభ్యుడు శ్రీ కె. ఎస్. నారాయణ కార్యక్రమాలను ప్రారంభిస్తూ తెలంగాణాలోని ఉపాధ్యాయు లెదుర్కొంటున్న సమస్యలను తొలగించుటకు ప్రభుత్వం పూనుకోవాలన్నారు. విధాన పరిషత్ సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి, రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. రాములు, రాష్ట్ర ఉపాధ్యాయ సంస్థ కార్యదర్శి శ్రీ పి రామయ్య స్కూల్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ జాలయ్య ప్రభృతులు సభలో పాల్గొనగలరు.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘ స్థానిక శాఖ అధ్యక్షులు శ్రీ పూర్వాపాధ వందనసమర్పణ చేశారు.

అసెంబ్లీ సమీపంలో ఊరేగింపులు సమావేశాలపై నిషేధం

హైదరాబాదు సికింద్రాబాదుల నగర పోలీసు కమీషనర్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనం, పబ్లిక్ గార్డెన్స్ ఆవరణకు అరమైలుదూరం లోపల చుట్టు ప్రక్కల అయిదుగురు గాని అంతకు మించిగాని యీ నెల 27 నుంచి వచ్చేనెల 2వ తేదీవరకు సమావేశాలు ఊరేగింపులుజరుపవీలు లేదని ఆదేశాలు విధించారు.

మత సంబంధమయిన ఊరేగింపులు బయలుదేరి తీయదలచిన ముందుగా అనుమతిపొందాలని ఆయన ఆదేశాలలో పేర్కొన్నారు.

శ్రీ జి. బి. పంత్ ఆరోగ్యానికి నగరంలో ప్రార్థనలు

కేంద్ర దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ పండిత గోవిందవల్లభ్ పంత్ త్వరలో రుగ్మతనుంచి కోలుకొని ఆరోగ్యం పొందాలని కోరుతూ నిన్న ఉదయం బొగ్గులకుంటలో జరిగినసభలో ప్రార్థనలు చేయబడినవి.

శ్రీ జనార్దన్ హరిజన్ సంస్థ వినోబా రాత్రిపాఠశాలల సంయుక్త యాజమాన్యాన బొగ్గుల కుంటలో సభ జరిగింది. సభలో పాల్గొంగించిన ప్రముఖులు కేంద్రమంత్రి దేశ వ్యవహారాల నిర్వహణలో చూపుతున్న శ్రద్ధాసక్తులను ప్రశంసిస్తూ ఆయన యీ గండంనుంచి బయటపడి పునరారోగ్యం పొందాలని కోరారు.

సికిందరాబాదు జైల్ విజిటర్లు

సికిందరాబాదు జిల్లా జైల్ అధికార విజిటర్లుగా శ్రీ అన్నం విశ్వనాథరావు, శ్రీ ముకుందాస్ మలానీ ప్రభృతులు నియమితు లయినారు. వారు యీనెల 28 నుంచి రెండేండ్ల పాటు అధికారంలో వుంటారు.

శ్రీరామనవరాత్యుత్సవములు: కవిసమ్మేళనాలు

నిజామాబాద్, ఫిబ్రవరి 27

స్థానిక శ్రీరామనవరాత్ర మహోత్సవ సంఘము ప్లవనామ సంవత్సర చైత్ర శుద్ధపాడ్యమినుండి నవమి వరకు అనగా మార్చి 17 నుండి 25 వరకు శ్రీరామనవరాత్రి మహోత్సవములు జరుపనిర్ణయించినది. ఉపన్యాసములు, హరికథలు, సంగీతకచేరీలు నృత్య ప్రదర్శనములు యీ సందర్భములో ఏర్పాటైనవి. ఈ సందర్భములో కవిసమ్మేళనాలు కూడా నిర్వహించబడగలవు. ఆంధ్ర ప్రదేశ్లో వున్న కవులు నవరత్నములు "శ్రీరాముని జననము" మీద తెలుగు వ్రాసి 20వ తేదీలోగా శ్రీ ఐ.యస్. శర్మ శ్రీరాధాకిషన్ సోని కన్వీనర్సు శ్రీరామనవరాత్ర మహోత్సవ సంఘం దేవిరోడ్డు, నిజామాబాదు చిరునామాకు పంపవలసిందిగా కోరబడుతున్నది.

'జర్నలిజం దినోత్సవం'

"పత్రికా రచన" దినోత్సవము నేడు ఉదయం 11 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్సుకామర్స్ కళాశాలకు చెందిన పత్రికా రచన శాఖ ఆధ్వర్యాన ఆశాఖలో జరుగుతుంది.

2 వ వారము
నేటి నుండి,
మార్చి 2 వరకు
సా॥ 2-30 గంటలకు
మ్యాటినీలు:-
సావిత్రి
తా॥ వాగేశ్వరరావు, రేలంగి, వరలక్ష్మి, సూర్యకాంతం.
కమల్
చాదర్ఘాట్, హైదరాబాద్.
(Nima)

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్ గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఫిబ్రవరి 27
(క్వింటల్ ధరలు)

వానకరాంలు	5 8-00 56.00
గర్కులు	50-00 52-00
పాలకుర్లు	58-00 56-00
24 నంబర్లు	64-00 66 00
బంగారుతీగెలు	66-00 69-00
గుజ్జులు	55 00 56 50
గొట్టెబియ్యం	59-00 59.50
కుసుమబియ్యం	59.00 59.50
దొడ్డబియ్యం	52-00 53-50
సెంబిరు గొ॥	55-00 59-00
సాంబర్లు	66-00 69-00
కొత్తసాంబర్లు	59-00 65-00
మాకులు	81-00 42-00
వరంగల్ సాం. పా॥	74-50 75 00
బన్సి గోధుమలు	55-00 61-00
కున్నులు	52-00 53-25
కందులు పెద్దవి	89-00 41-25
కందులు చిన్నవి	86 00 87-75
మినుములు	52-00 54.50
పెసగలు	46-00 49-00
శెట్లం గొ॥	81-00 88 00
పెసళ్ళు గొ॥	52-00 55-00
తె. జొన్నలు	88.00 41-00
ఎ. జొన్నలు	82-00 83-50
మిరపకాయలు	80-00 140-00
పసుపు	90-00 92-00
ఉల్లిగడ్డ గొ॥	18 00 18-00
చింతపండు గొ॥	89 00 74-00
నల్ల వులువలు	80-50 81-50
తెల్లనువ్వులు	129.00 145-00
సద్దలు	40 00 42-00
పెద్ద కందిపప్పు	54-00 56-00
చిన్న కందిపప్పు	48-00 51-00
శెనగపప్పు	60-00 61-00
పెసరపప్పు	66-00 67-00
మినుపపప్పు	70-00 71-00
అముదాలు	63-00 64-25
లంకపిండి	40-00 41-00
ఇలాచీదాన చి॥ 1కి	81-26 81-75
యెర్రనువ్వులు	120-00 122-00
యెర్ర బొబ్బర్లు	49-75 53-52
అల్లం	40-00 60-00
యెల్లిగడ్డ	85 00 86-00
పల్కునూనె	206 50
ధనియాలు	78 00 90-00
కర్పూరగోదుమలు	
లంకపప్పులు	89-00
యెర్రగోధుమలు	42-00 46-00

శ్రీ రామాపురంలో పశుప్రదర్శనము

శ్రీరామాపురం, ఫిబ్రవరి 27

శ్రీరామాపురంలోని కీలక పశుగణాభివృద్ధి శాఖవారు ఫిబ్రవరి 19, 20 తేదీలలో స్థానికముగా జరుపు పశుప్రదర్శనమునకు పరిక్క గ్రామముల నుండి వందల సంఖ్యలో పశువులు తెప్పించ బడినవి. కోళ్ళు కుక్కలు, మేకలు, గొర్రెలు, గేదెలు మొదలగు అనేక రకముల జంతువులు ప్రదర్శనమునందు ఉంచబడి పాలపోటీ, బండ్లలరుపుపోటీ, కచ్చరముల పరుగుపోటీలు నిర్వహింప బడినవి. రు.700 విలువగల వెండి కడియములు మరియు పతకములు వీనిలో గెలుపొందినవారికి బహూకరింప బడినవి. ఈ సందర్భముగా ఏర్పరచబడిన కార్యక్రమములో శ్రీ కె. చొక్కారావుగారు మాట్లాడుతూ మనదేశంలో నూటికి ఎనుబదివంతుల ప్రజలు వ్యవసాయముమీదనే ఆధారపడి యున్నారు వ్యవసాయము అభివృద్ధిచెందవలెనన్న మేలురకముల పశు జాతులను ప్రజలు పోషించ వలయును. దేశములో పశుగణాభివృద్ధికి ప్రజలయొక్క జీవనప్రమాణమునకు ముఖ్యాధారములు పశువులే. పశువులను కృత్రిమ శుక్ల సంపర్కము వలన అభివృద్ధి పర్చనగును అని తెలిపినారు. ఇంకా పీరు పాడి పరిశ్రమలు అభివృద్ధి ప్రజల జీవితమునకు ఎంతో మేలు చేకూర్చగలవన్నారు. తర్వాత శ్రీ తిరుపతిరెడ్డిగారు పశుసంపద ముఖ్యోద్దేశములను గురించి మాట్లాడినారు. మేలుజాతి పశువుల వలన ప్రజలకెంతో మేలు చేకూరగలదని శ్రీజి. మల్లారెడ్డి (బి. ఎ. ఎల్. ఎల్. బి.) మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వోద్యోగులతో సహకరించి వారి సహకారమును పూర్తిగా పొందవలయునని నుడివినారు. పశుగణాభివృద్ధి ముఖ్యముగా ప్రజలమీద ఆధారపడియున్నది కనుక ప్రభుత్వము వారిచే సహాయమును పూర్తిగా స్వీకరించవలయునని ప్రజలు ప్రభుత్వమునకు పూర్తిగా అండగా నిలచి ప్రభుత్వమునకు చేయూతనీయవలయునని నుడివినారు. పిమ్మట అసిస్టెంటు సర్జన్ మాట్లాడుతూ తమపశువున సర్వదా ప్రజలకు సహాయము ఇవ్వగలమన్నారు. శ్రీ కె. రామచంద్రా రెడ్డి అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ శ్రీ మురళీ మనోహరస్వామి ఈప్రాంతపు వారాణాసౌకర్యముల అభివృద్ధి అవశ్యకతను గూర్చి మాట్లాడినారు. పశుప్రదర్శనములలో గెలుపొందిన పశువుల యజమానులకు చొక్కారావుగారు బహుమతులు పంచిపెట్టారు.

మార్చి 3 శుక్రవారం సా॥ 3-30నుండి విడుదల
అత్యద్భుత సాహస కృత్యములు గల
రష్యన్ చిత్రము.
THE SWORD AND THE DRAGON
(ఇంగ్లీషు)
సినిమాస్కోప్ - సోవోకలర్:
అద్భుత ఆకర్షణ
"AMILLION IN ABAG"
(కార్టూన్)

అజంతా & **దీపక్ మహల్**
సికింద్రాబాద్ హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.
డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్: గాన్ మండీ-సికింద్రాబాద్.
(Nima)

మీరు మీబట్టలను చూచి గర్వించగలరు

"డెట్"తో ఉతుకబడినవి

● "డెట్"తో ఉతుకబడిన వస్త్రములు కాంతివంతముగా కన్పించును, "డెట్"లో శుభ్రపరచబడగల అపారమగు నురగనుబట్టి మీయొక్క వస్త్రములకు క్రొత్తం దనమును సమకూర్చును.
● "డెట్"తో ఉతుకబడిన వస్త్రములు స్వచ్ఛమైన, తెల్లనివిగా కన్పించును. "డెట్"లో కళ్లను తగిన మరి మించే గుణం ఉంటుంది. "డెట్" వస్త్రములను చర్మ తగులకుండా పరిశుభ్రముగా ఉతుకును, మరియు తెల్లనివస్త్రములను మరింత తెల్లనిగా చేయును.
● క్రొత్త విధానములో మీ బట్టలను ఉతకండి. — ఆరి గిడెట్"తో "డెట్" వస్త్రములను శుభ్రమైన మరియు కనమైన ఇంచులలో దక్కించుకుడు. మరియు ఇది సమర్థవంతమైన సరళ నిచ్చును. "డెట్" అనేది ఒకచక్కటైన వస్త్రములకు సమమైనది. - కూలదాగాని, ఉన్నిదుగాగాని, రేయాన్లుగాగాని అలెర్జీగాని, తెల్లనివి లేక రంగుగల వస్త్రములుగాగాని.
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

నేటి రాత్రి నేటి రాత్రి

(Nima)
రాజ్ కపూర్స్
జిస్దేశ్ మేగంగాబహతీహై
తా॥ రాజ్ కపూర్, పద్మిని, ప్రాణ్, చంచల్, లలితాపావర్, రాజ్ మెహర, నయాంపల్లి, సులోచన ఛటర్జీ, వానాపాసికర్, శివారి.
దిల్ షాద్ హైదరాబాద్. **మినర్వా** సికింద్రాబాద్.
నేటినుండి మార్చి 2 వరకు రెండు థియేటర్లలో ప్రతిరోజు 3 ఆటలు: 2-0, 5-45, 9-15 గం॥
దిల్ షాద్లో ఉదయము 11-0 నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సుబుకింగ్.
మినర్వాలో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్.
గమనిక:- మినర్వాలో మొదటి వారము స్త్రీలకు ప్రత్యేక వసతిలేదు.
మరియు ప్రకాష్ దీపక్ లిబర్టి
గుల్బర్గా. లాతూర్. నాందేడ్.
—డిస్ట్రిబ్యూటర్స్:- దిల్ షాద్ (ప్రయివేట్) లిమిటెడ్.

సూర్యాపేట ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయ సంఘ కొత్త కార్యవర్గం

సూర్యాపేట, ఫిబ్రవరి 27

విజయవాడ పట్టణ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘ ప్రచార ప్రతినిధి శ్రీ శంకరదేవ్ అధ్యక్షతన యీనెల 16 న సమావేశమై కొత్త కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో యీ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీయుత పరాంకుశము లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యక్షులు: కోట్ల నర్సయ్య, ప్రధానకార్యదర్శి: జరుగంటి రామకృష్ణ, సహాయ కార్యదర్శి: తిరునగరి యాదగిరిస్వామి, కోశాధిపతి మరింగంటి కృష్ణ మాచార్యులు మరో 5 గురు సభ్యులుగా ఎన్నికైనారు.

ఆరోగ్య పరిరక్షణకై
అగ్ మార్కుసరుకునేవాడండి


నెయ్యి, వెన్న, గుడ్లు, వంట నూనెలు, బియ్యం, ఆటా, బెల్లం, బంగాళాదుంపలు, పళ్ళు.
వ్యవసాయ సరుకుల (రశాల, విభజన, ముద్ర వేయడం) చట్టం ప్రకారం, వర్గీకరింపబడే అగ్ మార్కు సరుకులు శుద్ధమైనవి. వీటిలో ఏ విధమైన కల్తీ వుండదు.
ఆధారపడడానికి అనువైనది
అగ్ మార్కు
నాణ్యతకు, పరిశుభ్రతకు చిహ్నం.
AGMARK
DA 60/720.

బహుమతి బాండ్ల
మూడవ 'డ్రా'
బహుమతి బాండ్ల మూడవ త్రైమాసిక "డ్రా", హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్లోని జూబిలీహాలులో 1961 మార్చి 1వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది ఇక్కడ జరిగే "డ్రా"లో రు. 100 బాండుల "జి" వరుస చీట్లు, రు. 5 బాండుల "ఎఫ్" వరుస చీట్లను ఉంచుతారు
"డ్రా" జరుగు సమయంలో అందరూవచ్చి చూడవచ్చును.
"డ్రా" జరుగు స్థలంలో జాతీయ పొదుపు పత్రాలు, బహుమతి బాండ్లు విక్రయించ బడుతాయి. మొదటి రెండు "డ్రా"లలో బహుమతులు వచ్చిన బాండ్ల నెంబర్ల పట్టికలనుకూడా ఇక్కడ విక్రయిస్తారు.
(జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ డైరెక్టర్, హైదరాబాద్చే ప్రకటింప బడినది.)

వాణిజ్య & పరిశ్రమల శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కోరబడుచున్న టెండర్

నెం: 69.9/ S 4/60.

యథాప్రకారపు పద్ధతులపైన, స్పింట్స్ & వీవర్స్ ఫ్యాక్టరీ స్థాపనమునకు తగిన పరికరములు ఉపయోగింపబడినవి, మరియు నూతన మెషినరీలకొరకు వాక్కులకొరకు "మెషినరీ కొనుటకు టెండర్ నెం:6919/S4/60" అని వ్రాసి సీల్డు టెండర్లు పంపవలెను. ఫ్యాక్టరీని, ఆంధ్రప్రదేశ్ లోని వరంగల్ లేక మంచిర్యాల ప్రాంతములోగాని యేర్పాటు చేయవలెను.

అమ్మకపు నిబంధనలు, షరతులతో పూర్తి టెండరు ఫారములు సెట్టు మరియు పుస్తకపు రూపములోగల మెషినుల వివరములుచూపు జాబితాలను, డైరెక్టర్, వాణిజ్య & పరిశ్రమ శాఖ, చిరాగ్ అలీలేన్ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ నుండి పొందవచ్చును వాటికి నియమించిన వెల. రు: 2-0 మరియు 0-04 న పైసలు XXXII ఇండస్ట్రీస్ సప్లయిస్ పద్దుల క్రింద 11/2-H ఇతర పన్నులు ఏ ట్రెజరీలోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోగాని, లేక రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని చెల్లించవలెను అట్టి చలాన్ ఒరిజినల్ను తమ దరఖాస్తు వెంట జతపరచి, 15-3-1961 లోపున అందునట్లు పంపవలెను.

ఏ కారణము చూపక ఏ టెండర్గాని, లేక అన్ని టెండర్లుగాని, లేక తక్కువ రేటు టెండర్గాని, అంగీకరించుట లేక నిరాకరించుటకు వాణిజ్య పరిశ్రమల డైరెక్టర్ హక్కుగలిగి యున్నారు.

డైరెక్టర్
వాణిజ్య పరిశ్రమల శాఖ.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

అస్మరకపు ప్రకటన

దారుష్షఫాలోని హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిబ్రవరి 28వ తేదీ 1961 ఉదయం 11-30 నిముషాలకు కార్పొరేషన్ యొక్క ఈదగువ పేర్కొన బడిన రకముల ఖాళీ గోనె సంచులు బహిరంగ వేలముద్వారా విక్రయించబడుతవి.

1. నూరుసేర్లు పట్టే బియ్యపు గోనెసంచులు ఖాళీవి 20వ్వి.
2. నూటపదిసేర్ల పంచదారపట్టే ఖాళీ గోనెసంచులు 2 వేల ఐదు వందలు.
3. రెండు మణుగుల బియ్యంపట్టే ఖాళీ గోనె సంచులు 7 వేలు.
4. నూట పదిసేర్ల గోధుమపట్టే ఖాళీ గోనెసంచులు 16 వేలు.

హామీలలో పాల్గొనదలచినవారు ముందుగా రు 500 డిపాజిటు చెల్లించాల్సి ఉంటుంది.

ఇట్లు
కమిషనరు, ఎం.సి.హెచ్